relating to district municipalities referred to in sub-clause (1), it is stated that any rules relating to taxation also can be made applicable to these village panchayats over and above the taxation proposals provided in this Act. That means, power is sought to be given to these panchayats for additional sort of taxation. What is proposed here is that a declaration will be made through a notification saying that such and such provisions of taxation relating to district municipalities will also be adopted for the purposes of this Panchayat Act. What I feel is that a notification declaring that taxation proposals relating to District municipalities might be adopted to the village panchayats should be done only after inviting objections, if any, for the proposals.

Dr. M. Chenna Reddy : This will be initiated at the request of the panchayat and in such cases I do not consider that calling for objections should be taken up.

Mr. Speaker: The question is:

"That Clause 228 do stand part of the Bill."

The motion was adopted.

Clause 228 was added to the Bill.

CLAUSE 229

Mr. Speaker: There are no amendments to this clause.

Sri T. Viswanatham : I want to ask why this clause is introduced and what is the purpose achieved thereby. We have been talking about panchayat raj ; we want to vest powers in the panchayats and then again we introduce a clause like this. Already we have a clause according to which the panchayats are obliged to submit their budgets to the samithies and now we are having another clause. I have already said and I will repeat that these samithies and parishads are mere intermeddlers and this provision should go.

election authority' shall be inserted, and for the words 'the Commissioner or the District Collector himself', the words 'the Commissioner or the District Collector or the election authority himself or itself shall be substituted."

Mr. Speaker : Amendment moved.

ఇదివరకు చర్చలో కమిషనర్, ఆర్.డి.ఒ. ఎలక్షన్ అథారిటీగా ఉంటే సరిపోతుందని చాలామంది గౌరవ సభ్యులు చెప్పారు. House లో వ్యక్తమైన భావాలను పురస్కరించుకొని ఆర్.డి.ఒ, కలెక్టరుకు యిస్తే సరిపోతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ ఎలక్షన్ అథారిటీగా ఉంటే ఆర్ డి.ఓ. ఆయన అధ్యర్వంక్రింద, అతను ఏవైనా పవర్స్ డెలిగేట్ చేస్తే వాటిని నిర్వహిస్తూ ఎలక్షన్లు జరిపడంలో సహాయపడడానికి వీలుంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం : మొదట గవర్నమెంటు కొన్ని పవర్సు తీసుకున్నది. ఆ తర్వాత కొన్ని పవర్సు కమిషనర్‌కు యివ్వాలనుకున్నారు. ఏవి గవర్నమెంటు ఉంచుకోవాలి; ఏవి కమిషనర్‌కు యివ్వాలి అని ఆలోచించాము తిరిగి వాటిని యింకొకరికి యివ్వాలంటే, యింకి యాక్టు చేసుపన్న ఫలితమే తగ్గిపోతుంది కాబట్టి గవర్నమెంటు తీసుకున్న పవర్స్ గవర్నమెంటే వుంచుకుని, కమిషనర్‌కు యిచ్చిన పవర్స్ కమిషనర్‌వద్దనే వుంచమని, యీ డెలిగేషన్ ఆఫ్ పవర్ మానివేయమని పార్థిస్తున.

Dr M. Chenna Reddy : To implement the wishes and the desire expressed in this House, we have come forward with this amendment, because we also feel that the members might feel satisfied that by keeping the whole of election authority, collector, in the picture it will be more suitable and helpful. It is only for this purpose that the amendment is brought forward.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అదే ప్రభుత్వం యొక్క వుద్దేశం అయితే, దానిని స్పెసిఫిక్‌గా పెడితే బాగుంటుంది. మొదట కలెక్టర్ అంటే ఒప్పుకున్నాం అన్నారు. ఆ తరువాత కలెక్టర్ పవర్ డెలిగేట్ చేయవచ్చునంటున్నారు. ఇదంతా చివరికి ఒక మూకుమ్మడి క్లాజుగా తయారవుతున్నది. దీనిని ఆచరణలో అనేకరకాలుగా వుపయోగించవచ్చును. కాబట్టి, స్పెసిఫిక్‌గా 'ఎలక్షన్‌వరకు' అని పెడితే కొంతవరకు అర్థం అవుతుంది

time-. After all, if the Government wants to get it clarified, they can do it at any time. I shall put the amendment to the vote of the House.

Sri Tenneti Viswanatham: Sir, I shall give an amendment to the hon. Minister's amendment on the spot. It is like this. In both sub-clauses (2) and (4), for the words moved by the hon. Mininster, substitute "any of the powers vested by this Act in so far as they are related to elections". I am moving this amendment, Sir.

డా. యం చెన్నారెడ్డి: వారితో ఏకీభవిస్తున్నాను. కాని ఎలక్షను ఆధారిటీ వచ్చిన వ్యక్తి ఎలక్షనుకు సంబంధించినంతవరకు డెలిగేషన్ ఆఫ్ పవర్స్ వుండాలి.

So, we can even put it as sub-clause (5) and say that as far as the District Collector or the election authority and also delegate the powers to others in respect of conducting of the elections. To that extent, towards the end, I shall give an amendment. So, in place of my existing amendment, I shall give a new amendment proposing sub-clcause (5) specifying that the delegation of powers by the election authority to anybody else will be only as far as the conducting of elections is concerned.

శ్రీ తెన్నేటి విశ్వనాధం: అధ్యక్ష, ప్రభుత్వం కొన్ని పవర్స్ తీసుకున్నారు. ది గవర్నమెంట్ మే బై నోటిఫికేషన్ అని యిందులోకూడ వుంది. హవుస్‌కుకూడ రాకుండా అట్లా చేస్తే ఎట్లా? హవుస్ ఆలోచించి ప్రభుత్వం చేతిలో కొన్ని అధికారాలు పెట్టింది. అవి ప్రభుత్వమే చేయాలికాని వేరెవరు చేయకూడదనే వుద్దేశంతో చేసింది. అవి వారికి తెలియకుండాకూడ నోటిఫికేషను ద్వారా ఎవరికైనా అప్పగించేస్తే యీ లెజిస్లేషన్ అంతా ఎందుకు? ఆక్లాజు ఒమిట్ చేస్తే ప్రభుత్వానికి నష్టం రాదు.

డా. యం. చెన్నారెడ్డి: మేము ఏమి చేసినా అండర్ దిస్ ఆక్ట్ చేస్తాము. రిమూవల్ ఆఫ్ పంచాయత్ ప్రసిడెంటుగురించి—యింకా యితర విషయాలు చెప్పి ఫిక్‌గా మాట్లాడుతున్నాము. ఆక్టు ప్రొవిజను ప్రకారమే మేము చేస్తాము.

(b) The provisions of sub-sections (3) and (4) shall apply as far as may be in regard to the power delegated under this sub-section."

The amendment was adopted.

Mr. Speaker : The question is :

"That Clause 230, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 230, as amended, was added to the Bill.

CLAUSE 231

Mr. Speaker : There is one amendment given notice of by Sri K. L. Narasimha Rao.

Sri K. L. Narasimha Rao : Sir, I beg to move :

"Add the following at the end of sub-clause (3) of clause 231 :

'and all other orders passed by the Munsiff Magistrate on the origional or appellate side."

Mr. Speaker : Amendment moved.

శ్రీ కె. యల్. నరసింహారావు : అధ్యక్ష, ఇది రివిజనుకు సంబంధించిన క్లాజు. న్యాయ పంచాయతీలకు, కన్సీలియేషను బోర్డులకు సంబంధించిన దానిని ప్రభుత్వం తనంతట తానుగాని, అప్లికేషన్ మీదగాని రివిజను పిటిషను డిల్ చేయడానికి వీలులేదని స్పష్టంగా వ్రాశారు. ఈ పంచాయతీ వ్యవహారాల సందర్భంలో ప్రభుత్వం తనంతటతానుగాని అప్లికేషను వచ్చిన సందర్భంలోగాని ఆపైలు తెప్పించుకొని తీర్పు ఇవ్వడానికి సంబంధించిన క్లాజు. కాని మనం కొన్ని విషయాలు కోర్టు ఆఫ్ లా కు అప్పచెప్పాము. అటువంటి విషయాలపై ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ పైడు తీసుకుని రివిజన్ పేరుతో తీర్పులు చెప్పడమునకు పూనుకోవడం న్యాయం కాదే— కోర్టు ఆఫ్ లాకు అప్పచెప్పినని రివిజను అవసర మనుకుంటే కోర్టు పైడునే రివిజను చేయాలికాని ఎగ్జిక్యూటివ్ పైడ్సు తీసుకొని చేయడం న్యాయం కాదు. మున్సిఫ్ మెజస్ట్రేట్ ఒరిజనల్‌లోగని, అపెలెట్‌గాని డిసైడ్ చేస్తే దానిని యీ క్లాజుకిందప్రభుత్వం తీసుకోకూడదనేది నా అమెండుమెంటు. దానిని మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

అనేది సబ్ క్లాజు (3) లో స్పష్టంగా ఉంది. ఆట్లాగే మునసబ్ కోర్టుకు కాని ఇతర కోర్టులకు సంబంధించి ఏమి చేయడానికీలేదు. న్యాయ పంచాయతీలకే సంబంధించి ఉండడానికి లేదన్నపుడు మునసబ్, మేజిస్ట్రేటులకు అసలే ఉండదు. రాజగోపాల నాయుడుగారు ఒక ప్రక్క గవర్నమెంటు powers delegate చేస్తోంది, కమిషనరుకు పోతున్నాయి అంటున్నారు; మరొక ప్రక్క గవర్నమెంటు in their discretion at any time, either suo moto or on application Powers తీసుకున్నది అంటున్నారు. శాసన సభ్యులు ఎవరైనా ఫలానాచోట అన్యాయం జరిగిందని చెప్పినప్పుడు అప్లికేషన్ ఇవ్వమని చెప్పవచ్చు, లేదా suo moto చేయవచ్చు, గవర్నమెంటుకు ఈ అధికారం వుండడం సంతోషంతో ఆమోదిస్తారనుకున్నాను.

If we use our discretion wrongly, that is different. But even then, there is a provision, providing that Government shall not pass orders prejudicing any party unless each party has an opportunity of making a representation.

ఈక్లాజుప్రకారం కూడా we have to give opportunities to the other party to represent.

Mr. Speaker: The question is:

"Add the following at the end of sub-clause (3) of Clause 231 :

'and all other orders passed by the Munsif Magistrate on the original or appellate side'.".

The amendment was negatived.

Mr. Speaker : The question is :

"That Clause 231 do stand part of the Bill".

The motion was adopted.

Clause 231 was added to the Bill.

CLAUSES 232 and 233

Mr. Speaker: The question is :

"That Clauses 232 and 233 do stand part of the Bill."

The motion was adopted.

Clause 232 and 233 were added to the Bill.

to the gram panchayat at its next meeting and on application of such person made within thirty days of the date on which he has ceased to be a member under that sub-section, the gram panchayat may grant him further time which shall not be less than three months for making the oath or affirmation and if he makes the oath or affirmation within the time so granted, he shall, notwithstanding anything in the foregoing sub-sections or in clause (k) of section 20 continue to hold his office.

(5) Every member of a Nyaya Panchayat shall, before he enters upon his office, make an oath or affirmation of his allegiance to the Constitution of India in the form laid down in sub-section (1), and the provisions of sub-sections (1) to (4) shall, so far as may be, apply to the member of the Nyaya Panchayat."

Clauses 234 to 237 shall be renumbered as clauses 235 to 238 respectively.

Mr. Speaker: Amendment moved.

(Pause)

Mr. Speaker : "The question is :

After clause 233 the following clause shall be inserted namely :

Clause 234 : *Oath of allegiance to be taken by members :* (1) Every member of the gram panchayat shall, before taking his seat, make at a meeting of the gram panchayat an oath or affirmation of his allegiance to the Constitution of India in the following form, namely:

"I, ... having become a member of the gram panchayat swear in the name of God/ solmnly affirm, that I will bear true faith and allegiance to the Constitution of India as by law established, that I will uphold the sovereignty and integrity of India and that I will faithfully discharge the duty upon which I am about to enter.

Sri Vavilala Gopalakrishnaiya: Sub-clause(2)says:"Government shall have power to amend, add to or repeal the rules in the said schedule" క్లాజ్ 285 (2) ప్రకారం దానిక్రిందచేసే రూల్స్ ఈ సభముందుకు వస్తాయి, పంచాయితీ సమితి చట్టాలలో నోటిఫికేషన్లు కూడా ఈ సభముందుకు రావాలని నిర్ణయించినాము. ఆ విధంగా జరుగుతున్నదికూడా అట్లాగే ఈచట్టం క్రింద నోటిఫికేషన్లు కూడా ఈ సభానేపరిపెట్టే ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను.

Dr. M. Chenna Reddy: I am not at the moment quite sure about the position with regard to panchayats. I will check up and adopt the same proceedure.

(శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య: Spirit accept చేసారు.word కూడా accept చేస్తే సరిపోతుంది. Act passed అయిన తరువాత ఇది statutory provision కావి రూల్సులో వచ్చేది కాదు.

Mr. Speaker: You (Dr. Chenna Reddy) can get it done later. It is agreed: if it is there, it will go in; if it is not there. It will not go in.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం: ప్రతిసారి చెబుతున్నదే, మరొకసారి చెబుతామని అనుకుంటున్నాను. ఈ విధంగా జనరల్ క్లాజు లు పెట్టడం legislation పద్ధతి కొంచెం మనవి చేస్తున్నాను మేము కష్టపడి భోజనాలు కూడా సరిగా చేయకుండా ఇంకబిల్లు పాస్‌చేసిన తరువాత if any difficulty arises అని జనరల్ క్లాజు పెడితే ఎట్లా ఆ difficulty ఏమిటో define చేయరు.

The limits of those difficulties are not defined. ఇప్పటికైనా మన legislation draftsmen కొంతైనా మనస్సు మార్చుకుంటారేమో అని, మినిస్టర్లు మార్చుకుంటారేమో అని చెబుతున్నాను.

డా. యం.చెన్నారెడ్డి: అంతా మార్చుకుని విశ్వనాధంగారివంటి వారికి భోజనం లేకుండే అవస్థ పట్టకూడదనే ప్రయత్నం, ఎంత comprehensive గా చేసినా విశాలమైన వ్యవహారం కాబట్టి ఇటువంటిది ఒకటి పెట్టుకోవలసి ఉంటుంది.

Mr. Speaker : They are not able to foresee them now.

Sri Tenneti Viswanadham: They must foresee the outer limits.

Mr. Speaker : The question is :

"That Clause 238 do stand part of the Bill".

The motion was adopted.

Clause 238 was added to the Bill.

CLAUSE 2

Sri P. Sundarayya : Sir, I beg to move:

"In sub-clause(2) of Clause 2 omit the words 'in an agricultural land' and the word 'wall' ".

Sri Tenneti Viswanatham : Sir, I beg to move :

"Delete sub-clause (2) of clause 2".

"Delete sub-clause (3) of clause 2".

Sri P. Sundarayya : Sir, I beg to move :

"In sub-clause (9) of Clause 2 for items (i) and (ii)' substitute the following

"The Sarpanch of the panchayat".

Dr. M. Chenna Reddy : Sir, I beg to move :

"(i) After item (1), the following item shall be inserted, namely:—

"2) 'Board' means a conciliation Board constituted under section 153"; and

(ii) items (2) to (6) shall be renumbered as items (3) to (6) respectively ; and

(iii) item (6) shall be omitted.".

Mr. Speaker : Amendments moved.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్ష. క్లాజు (2) సబ్-క్లాజు (9) కి, సబ్ క్లాజు (9) కి నా సవరణలు వున్నవి. మొత్తము బిల్లు అంతా ఒక రకముగా వున్న పుడు సబ్-క్లాజు (9) ని మార్చేదానికి వీలులేదు కనుక press చేయడము లేదు. Executive authority అంటే సర్పంచ్ అని పెట్టమన్నాను. ఇదివరకే అది పోయింది కాబట్టి ఈ సవరణ నిర్వచనములో పెట్టడములేదు ఇక సబ్-క్లాజు (2)లో building అనేదానిదగ్గర a shed other than a cattle shed in an

డా॥ యం. చెన్నారెడ్డి : విశ్వనాధంగారు చెప్పిన విషయాలకే ముందు మనవిచేస్తాను. Delete sub-clause (2) of clause (2) అన్నారు. తరువాత delete sub-clause (3) of clause (2) అన్నారు. ఇప్పుడు delete sub-clause (1) అంటున్నారు.

శ్రీ వెన్నేటి విశ్వనాధం : ఆదికాదు, సబ్-క్లాజు 3 అండి

డా॥ యం చెన్నారెడ్డి : జిల్లాపేర్లు వ్రాయమన్నారు. వ్రాయడానికి ఏమీ అభ్యంతరములేదు. 20 జిల్లాలపేర్లు వ్రాయాలని తప్ప మరేమీ లేదు. ఇక building అనేదానిలో cattle shed in an agricultural land అనాలా లేక cattle Shed అంటే సరిపోతుందా అనే విషయముంది. Agricultural land లో వున్న cattle shed ని exempt చేయాలని సెలక్టు కమిటీ అభిప్రాయము. Cattle shed in villages అనే principle పెట్టకుండా వుంటే బాగుంటుందని చెబుతున్నారు. Practicalగా అన్నిచోట్ల అది సాధ్యముకాదు, అటువంటప్పుడు వాటికి exemption ఇవ్వకూడదనే ఆలోచన ఇందులో cover అవుతుంది Sanitary point of viewలో చూస్తే cattle shedని గ్రామము బయట పెడితే బాగుంటుంది కాని అన్నిచోట్ల అది సాధ్యముకాదు కనుక exemption ఇవ్వకుండా వుండాలనే ఉద్దేశముతో ఇక్కడ పెట్టబడింది. ఇక wall, hut and other such structure whether of masonary. bricks, wood, mud, metal or any other material whatsoever అని వుంది. ఇది చాల ముఖ్యము. ఈ wall కట్టడానికి permission ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా చూచుకోవలసి వుంటుంది. ఒకరికి ఇంకొకరికి తగాదాలు రావడానికి అవకాశము వుంటుంది. Encroachment జరుగుతుంది అందుచేత definitionsలో ఇట్లా చెప్పడము అవసరమని అనుకొంటాను.

Mr. Speaker: The question is :

"In Sub-Clause (2) of Clause 2 omit the words "in an agricultural land" and the words "wall".

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"Delete sub-clause (2) of Clause 2".

The amendment was negatived.

శ్రీ పి. సుందరయ్య : In rule 11 for the words "and at all reasonable times .....under this Act" substitute the words "and at all reasonable times without charge be open to the inspection by any member of panchayat అని సవరణ ఇచ్చాను. who pays any tax under this Act అనేది వుండదను కోండి. Rule 11 లో minutes of the proceedings at every meeting of a panchayat ... ... shall be read and recorded at the next meeting అంతవరకు బాగానేవుంది. And at all reasonable times without charge be open at the office of the panchayat to the inspection of any person who pays any tax under this Act' అని అంటే గ్రామస్థులలో ఎవరైనా సరే ఏ ఆఫీసులో minutes book చూసుకొనే దానికి హక్కువస్తుంది. ఇది democratic గా వున్నట్లు కన్పిస్తుందికాని 4 రోజులకొక పుస్తకాన్ని వ్రాయవలసి వస్తుంది. అందు వల్ల పంచాయతీ సభ్యులు ఎప్పుడు కావాలంటే అప్పుడు వెళ్లి refer చేసుకొనే హక్కువుంటే సరిపోతుంది. ఎవరైనావచ్చి minutes book చూసుకోవచ్చునంటే సాధ్యమైన పనికాదు. ఆరకముగా functioning జరగడము సాధ్యముకాదు. మెంబర్సు వెళ్లి ప్రజలకు ఎట్లాగూ చెబుతారు కాబట్టి ఎవరు పడితేవారు చూసుకోవచ్చుననేది అనవసరమని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం : అధ్యక్ష, Minutes of the proceedings .....and entered in a book అన్నారు. మామూలుగా ముసిసిపాలిటీలో తీర్మానము ఇలా వ్రాస్తున్నాము అని వ్రాసి మెంబర్సుకు చదివి వినిపించి next stage కి వెళ్లడము జరుగుతుంది. కాని ఇందులో minutes of the proceedings.....recorded at the next meeting అని వుంది దానికి అర్థము చెబితే తరువాత చెప్పడానికి వీలుగా వుంటుంది Shall be read and recorded at the next meeting అంటే confirmed కి బదులుగా recorded అని వ్రాశారా ? Meeting time లోనే record చేసి next meeting లో చదివి confirmation చేసుకొనే అలవాటువుంది. అందు వల్ల shall be read and confirmed at the next meeting అని వుండా అని నా మనవి.

డా. యం. చెన్నారెడ్డి : రికార్డింగ్ అంటే మెంబర్స్ ఎప్రూవ్ చేసిన తరువాత ప్రెసిడెంట్ "all members have agreed" అని వ్రాస్తే ఆ రికార్డింగ్ ఫైనల్ అవుతుంది.

conveys the meaning that hon. Sri Tenneti Viswanatham wants to convey. So, if there is further change and if it is not complete or convey that meaning in any other context it is stated as confirmed. I will certainly have no objection.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్ష, నా సవరణను గురించి ఏమీ చెప్పలేదు. ఇంతమంది యాత్రికులాగా వచ్చి చూడలా, మెంబరు ఇంటికి వచ్చి చూస్తే చాలని నా సవరణ.

Dr. M. Chenna Reddy : వారే మన్నారంటే —

".....be open at the office of the panchayat to the inspection of any person who pays any tax under this Act" ఇంత మంది వచ్చి చూడాలంటే వారన్నట్లే ఇది democratic గా అందరికీ అవకాశాలుంటాయి ఏమని డిఫెన్స్ పాసయిందో చూసుకోవానికి అది వారు restrict చేయమంటే కూడ మాకు అభ్యంతరంలేదు.

I am prepared to accept that.

Mr. Speaker : So, the amendment No. 311 is accepted.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్ష, మినిట్స్‌కు సంబంధించింది, ప్రజలంతా — టాక్స్ పే చేసేవారంతా — చూడవచ్చునని వుంది, నేను సవరణ పెట్టాను. పంచాయతి మెంబర్సునకు పెట్టితే సరిపోతుందని. అది ప్రభుత్వం పెట్టినట్లే వుంటే బాగుంటుంది. రెస్ట్రిక్ట్ చేయడం ఎందుకు అనేది మళ్లా వచ్చింది. మీరు చెపితే, ప్రభుత్వం ఒప్పుకొని..... ..

డా. యం. చెన్నా రెడ్డి : I accept it, Sir.

శ్రీ పి. సుందరయ్య : ప్రభుత్వం పెట్టినట్లే పెట్టించండి. ఏ టాక్స్ పేయర్ అయినా వచ్చి చూచుకొనేటట్లు.....

మిస్టర్ స్పీకర్ : They have agreed.

శ్రీ పి. సుందరయ్య : నా అమెండుమెంటుగా కాకుండా ప్రభుత్వం అమెండుమెంటుగానే పెట్టండి. I beg leave of the House to withdraw my amendment.

The amendment was, by leave of the House, withrawn.

Dr. M. Chenna Reddy : I beg to move:

In Rule II for the words "and at all reasonable times .....under this Act" substitute the words "and, at all reasonable times without charge be open at the office of the Gram Panchayat to the inspection of any person who pays any tax under this Act".

(ii) after rule 12, the following new rule shall be inserted and rules 13 to 41 shall be renumbered as rules 14 to 42 respectively.

"13 (1) Notwithstanding anything in these rules, the Commissioner may notify a Gram Panchayat for the appointment of a revision officer to conduct general revision of assessment books. The revision officer who may be appointed for a specific period shall exercise the powers, discharge the duties and perform the functions of the executive authority under these rules in so far as such powers, duties and fuctions relate to the revision of assessment books under rule 12. On the issue of such a notification, for the term "Executive Authority" wherever it occurs in these rules in so far as they relate to such revision and publication of notices, the term "revision officer" shall be deemed to have been substituted.

(2) (a) The Commissioner shall appoint a revision officer for a Gram Panchayat so notified and direct the Executive authority to make available such staff from the Gram Panchayat as he may deem necessary to enable such officer to carry out his duties.

(b) The Commissioner shall recover from the Gram Panchayat cancerned the whole or such proportion of the salary and allowances paid to the revision officer and such contribution towards the leave allowances and provident fund of that offiicer as the Commissioner may, by general or special order, determine.

(c) The executive authority shall, subject to the provisions of rule 9 maintain the assessment books relating to the house tax in accordance with the revision made by the revision officer.

(d) The executive authority shall, when so requested by the revision officer, make available to the revision officer such staff as may be necessary for the exercise of

Mr. Speaker : So, that amendment 'for 15 days' substitute '30 days' is accepted ?

Dr. M. Chenna Reddy : yes.

(శ్రీ పి. సుందరయ్య : గ్రామాలలో కూడా 5 సంవత్సరముల కొకసారి రివిజన్ ఆఫ్ ఎసెస్‌మెంట్ చేయాలన్నారు. మునిసిపాలిటీలలో కూడా 5 సంవత్సరాలకొకసారి చేస్తున్నారు. ఇప్పటికే అన్నిటి ధరలు విపరీతంగా పెరిగి గ్రామప్రజలు ఎంతో బాధపడుతున్నారు. అవసరం అనుకొంటే పంచాయతీలే చేసుకొంటాయి. అంతేగాని తప్పనిసరిగా 5 సంవత్సరములకొకసారి చేయాలని వుండకూడదు. కేవలం పంచాయతీలను స్వయంపోషకం చేయటానికే పన్నులమీద పన్నులు వేసే విధంగా మనం ఆదేశాలు కల్పిస్తున్నాము. అందువల్ల ఇది ఉండవలసిన అవసరం లేదని భావిస్తూ మంత్రిగారు ప్రతిపాదించే సవరణను వ్యతిరేకిస్తున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను నిన్నకూడ మనవిచేశాను, ఇప్పుడు పంచాయతీలకు రెవెన్యూ ఆఫీసరును వేస్తున్నారు. వారు వచ్చి భూములను కొలిచి వారి ఇష్టం వచ్చినట్లు నిర్ణయిస్తారు. ఇది పంచాయతీకి కూడ ఇష్టంలేదు. స్థానిక పరిస్థితులను బట్టి ఇది దుర్భరంగా ఉంటుందని పంచాయతీకూడ అనుకుంటున్నది. బలవంతపెట్టి ఆఫీసరును విధిగా అంగీకరించాలంటున్నారు. కోర్టుకు వస్తే పంచాయతి ఏమి చెప్పింది అని అంటున్నారు. పంచాయతి చెప్పింది అసలు జరుపుటకు వీలులేదు వారు చేసిందే act ప్రకారము authorised గనుక దానినే అమలు జరపాలంటున్నారు. కాబట్టి ఇది అన్నివైపులనుండి బిగదీసినట్లు వుంది. ఆమాత్రం కూడ స్వాతంత్ర్యం లేకుండా చేస్తే కష్టం. వారు చాలా heavyగా వేస్తున్నారు. రూపాయి ఉన్నది 18 రూ॥లు; రెండు రూ॥లు ఉన్నది 33 రూ॥లు బలది. ఈ విధంగా ఇండ్లకు పెంచి వేస్తున్నారు. సామాన్యులు భరింపలేకుండా ఉన్నారు. పెద్దవారు కోర్టులకు పోవుటకు ప్రయత్నం చేస్తున్నారు. కాని సామాన్యులకు సాధ్యం కాదు. కాబట్టి ఈ ఆఫీసరుకు ఉన్న absolute powers ను తగ్గించి పంచాయతీలనే పెంచుకోమంటే ఇష్టమైనప్పుడు, అవసరమైనప్పుడు పెంచుకొంటారు. ఆ విషయంగురించి ఆలోచించాలని కోరుతున్నాను.

డా. యం. చెన్నారెడ్డి : ఐదు సంవత్సరములకు ఒకసారి రివిజన్ చేయడం తప్పనిసరిగా అవసరమా అని సుందరయ్యగారంటున్నారు ఇలా రివిజన్ చేసినప్పుడల్లా గ్రామాలలో పన్నులు పెరిగిపోతున్నవని అంటున్నారు. కాని ఇది చాలా rationalized పద్ధతి. ఐదు సంవత్సరాలకు ఒకసారే రివిజన్ పెట్టకపోతే

Mr. Speaker : The question is :

(i) For proviso to sub-rule (1) of rule 12, the following provisos shall be substituted, namely :

"Provided that a general revision of assessment books shall be made once in every five years ;

Provided further that the Government may, by notification in the AndhraPradesh Gazette,advance or postpone the date of general revision of assessment books or fix intervals at which such revision shall be made."

(ii) after rule 12, the following new rule shall be inserted and rules 13 to 41 shall be renumbered as rules 14 to 42 respectively.

"(13 (1) Notwithstanding anything in these rules, the Commissioner may notify a Gram Panchayat for the appointment of a revision officer to conduct general revision of assessment books. The revision officer who may be appointed for a specific period shall exercise the powers discharge the duties and perform the functions of the executive authority under these rules in so far as such powers, duties and functions relate to the revision of assessment books under rule 12. On the issue of such a notification, for the term "Executive Authority" wherever it occurs in these rule in so far as they relate to such revision and publication of notices, the term "revision officer" shall be deemed to have been substituted.

(2) (a) The Commissioner shall appoint a revision officer for a Gram Panchayat so notified and direct the Executive authority to make available such staff from the Gram Panchayat as he may deem necessary to enable such officer to carry out his duties.

Mr. Speaker: The question is :

"That Schedule II, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Schedule II, as amended, was added to the Bill.

SCHEDULES III to V

Mr. Speaker : There are no amendments to Schedules III to V. The question is :

"That Schedules III to V do stand part of the Bill"

The motion was adopted.

Schedules III to V were added to the Bill.

SCHEDULE VI

Sri P. Sundarayya : Sir, I beg to move:

In the proviso to rule 4 delete the words and 'the President and Vice President and members of a Panchayat constituted under the old Andhra Area Act for the villages in the Scheduled Areas.'

Mr. Speaker: Amendment moved.

Dr. M. Chenna Reddy : Sir, I beg to move :

1. "For rule 7 in Schedule VI to the Bill, the following rule shall be substituted, namely:-

"7. First Ordinary election-The Commissioner shall cause, the first ordinary election under this Act to a Gram Panchayat and the first meeting of the Gram Panchayat under sub-section (3) of section 12 after such election, to be held on any day before the first July, 1964."

జరుపుట లేదు. ఎన్నికలు జరుపకపోతే అన్ని ప్రాంతాలలోనూ జరుపకుండా ఉండాలి. జరిపితే అన్నింటికీ ఒకేసారి జరపాలి. కొన్నింటికి జరిపి, కొన్నింటికి జరుపక పోవటలో రాజకీయ విచక్షణలేదని వారు చెప్పవచ్చు. అది వారి Party నిర్ణయం అయితే నేను చేయగలిగేది ఏమీలేదుఖ మ్మంలో December లో ఎన్నికలు జరిపాము కాబట్టి అక్కడ ఎన్నికలు జరుపము అని, శ్రీకాకుళంలో April, May నెలల్లో జరిపాము. కాబట్టి అక్కడ జరుపుచాషని అంటున్నారు. ఈ 6 నెలల్లో ఏమి వచ్చిందిఖ మ్మంలో 1961 జనాభా లెక్కల ప్రకారం జరిగి నదా అంటే అదీ లేదు. Regrouping చేయ బడలేదు. అందువల్ల ఈ క్రొత్త Act వచ్చేవరకూ Agency లో ఎన్నికలు జరుప వద్దని మేము objection తెచ్చాము. కాని మంత్రిగారు ఒప్పుకోలేదు. Regrouping కు time యిచ్చారు. మేము చెప్పిన సూత్రాలను వేటినీ అంగీకరించకుండా ఎన్నికలు జరిపారు. ఇప్పుడు ఖమ్మంలో, భద్రాచలంలో ఎన్నికలు జరుపము అనీ, శ్రీకాకుళంలో మాత్రమే జరుపుతామని అనడం సమర్థనీయం కాదు. శ్రీకాకుళం Agency లో ఒక సమితి కమ్యూనిస్టుపార్టీ సభ్యుల యాజమాన్యంలో వున్నది. మరల ఎన్నికలు జరిపి, కుస్తీలు పట్టి ఎలాగైనా దానిని ఊడబెరకాలని అనుకుంటే నేను చెప్ప గలిగింది ఏమీలేదు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడిన మేము అక్కడ ఉండడం యిష్టం లేకపోతే మీకు Supersede చేయడానికి Powers వున్నవిగాన తీసివేయండి. కమ్యూనిస్టులు వచ్చారు కాబట్టి ఎన్నికలు జరుపుతామంటే ఎలాగు? ఖమ్మం, భద్రాచలం Agency ల కంటే 6 నెలల తరువాత జరిగింది గాన శ్రీకాకుళంలో ఎన్నికలు పెడతామంటే ఏ విధంగా సబబు?

అందుచేత యీ 2 సవరణలు అంగీకరిస్తే రెండింటిలో పెట్టకుండా వుంటే మంచిది. రెండింటిలో పెట్టమనే నేను ఆడుగుతున్నాను. ఇష్టంలేకపోతే రెండింటిలోను వద్దు. అంతేగాని శ్రీకాకుళంలో మాత్రం పెట్టుతాము. ఖమ్మంలో పెట్టము అని అనడం ఏ రీతిగాను సమర్థనీయం కాదు. మంత్రిగారు తీవ్రంగా ఆలోచిస్తారని కోరుతున్నాను.

శ్రీ కె. యల్. నరసింహారావు : అధ్యక్ష, ఈ విషయం యిప్పుడు ఒక రూపంలో వుంది. బిల్లులో మరొకరూపంలో వచ్చింది. Select Committee లో ఒక రూపాన్ని మార్చుకున్నది. మంత్రిగారికి అనేక సందర్భాలలో మేము చెప్పడం జరిగింది. మాకు Categorical గా హామీ యిచ్చిందేమిటంటే 62 Census ఆధారం చేసుకొని అన్ని పంచాయతీలతో పాటు తప్పనిసరిగా భద్రాచలం, నూగూరు areas లో కూడా ఎన్నికలు జరిపిస్తామని అందుచేత మా amendment మీద

3 categories ను మేము eliminate చేశాం. అనే సంగతి మనవి చేశాను. కాని general disussion లో ఒక విషయం మనవిచేశాను. ఏవో 2-3 ప్రాంతాలలో ఎన్నికలు జరిగినంత మాత్రాన కాంగ్రెస్‌కు అదృష్టం లేక కమ్యూనిస్టుపార్టీ అదృష్టం seal అవుతుంది అనుకుంటే నేనేమీ చేయలేను. మేము చెప్పిన arguments hold వున్నా ground ఉన్నా కూడా మొత్తం మీద ఎన్నికల జరపాలంటే ఆలోచించడానికి సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను. Town Committee ఎన్నికలు జరపడం మీద వివాదం వేరే లేదు. దానిని వేటిగా పెట్టకూడదనే అభిప్రాయం చెప్పబడుతున్నది. ఆవిధమైన ఆలోచన ఉన్నప్పుడు మొత్తంమీద ఎన్నికలుజరగాలనే ఆలోచన ఉన్నప్పుడు నేను దానిని అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాను. నాకేమీ అభ్యంతరంలేదు, ఇంత పెద్దబిల్లు తెచ్చి యింతదీర్ఘంగా చర్చలుజరిపిమీరంతా సహకారం యిస్తున్నప్పుడు instrumental గా దానిని ఆలోచించడానికి అభ్యంతరం వుండదు. దీనిని చేయకూడదని ఊహ నాకేమీ లేదు. మొత్తంపై ఎన్నికలు జరపాలి అని అంటే ఆనిర్ణయం సుందరయ్యగారిపై వదలిపెట్టుతాను. దానివల్ల ఆ areaలో వుండే tribals కు నష్టం అవుతుంది. seats తగ్గుతాపోయి వారు పెట్టమని అంటే తప్పకుండా వారి areas తీసుకోవడానికి సిద్ధంగావున్నానని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : అన్నింటికి జరపమని కోరుతున్నాను.

Dr. M. Chenna Reddy : I agree, Sir.

"and the president and vice-president and members of a panchayat constituted under the old Andhra Area Act for the villages in the Scheduled Areas" ఉన్నంతవరకు delete చెయ్యడానికి నేను అంగీకరిస్తున్నాను.

Mr. Speaker: The question is:

"In the proviso to rule 4 delete the words "and the President and Vice President and Members of a Panchayat constituted under the old Andhra Area Act for the villages in the Scheduled Areas".

The amendment was adopted.

CLAUSE 1

Dr. M. Chenna Reddy : Sir, I beg to move:

"In sub-clause (1) for the expression "the Andhra Pradesh Village Panchayats Act, 1963", the expression "the Andhra Pradesh Gram Panchayat Act, 1963" shall be substituted."

Mr. Speaker : Amendment moved.

(Pause)

Mr. Speaker : The question is :

"In sub-clause (1) for the expression "the Andhra Pradesh Village Panchayats Act, 1963", the expression "the Andhra Pradesh Gram Pancyats Act, 1963" shall be substituted."

The amendment was adopted.

Mr. Speaker : The question is :

"That clause 1, as amended, do stand part of the Bill"

The motion was adopted.

Clause 1 as amended was added to the Bill.

PREAMBLE

Mr. Speaker : The question is :

"That Preamble do stand part of the Bill."

The motion was adopted and Preamble was added to the Bill.

LONG TITLE

Dr. M. Chenna Reddy : Sir, I beg to move :

"For the word "Panchayat" wherever it occures throughout the Bill including the long title, the expression "Gram Panchayat" shall be substituted."

అది చాల ముఖ్యమైనదిగా మేము భావిస్తున్నాము. అది చేసినంతమాత్రాన గ్రామాలలో తగాయిదాలు పోయి ఏదో భూతల స్వర్గం అవుతుందని మేము ఆశించడంలేదు. ఒక పగ్గిక్కన గ్రామాలలో బాగా డబ్బు ఉన్నటువంటివాళ్లు, పెత్తనం చేయగలిగినటువంటివాళ్లు ఉన్నపుడు మనం ఎన్ని జాగ్రత్తలు institutions లో తీసుకొన్నప్పటికి కూడాను వాటియొక్క ఫలితాలు పూర్తిగా, మనము అనుకొనినట్లుగా లేకపోవచ్చు. ధనవంతుల ప్రాబల్యము ఉన్నంతకాలం వీటిని బాగుచేయగలమనే ఆశ మాకేమీ లేదు. కాని ఉన్నంతలోనైనా కాస్త పని చేయాలంటే గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని చేయాలి. గ్రామాలలో పునర్విభజన చేసేటప్పుడుకూడ మంత్రిగారు చెప్పినటువంటి సూచనలను Act లో పెట్టినట్లయితే అది జస్టిసియబుల్ అయి ఉండేది. అంచరకు ఎక్కువ ఆమోదకరముగా ఉండేదని నా అభిప్రాయం. Executive Officers ను గ్రామపంచాయతీల ఆమోదంతోనే వేయాలని పేసినప్పుడుకూడ సర్‌పంచ్‌కి ఒక సెక్రటరీగా పని చేయాలి తప్ప అతను స్వతంత్రముగా చర్య తీసుకోవడానికి వీలులేని రీతిగా లేకపోతే గ్రామపంచాయతీలు నామమాత్రం అవుతాయని, లేకపోతే ద్వందపరిపాలనగా మాత్రం తయారవుతాయని నిజమైన గ్రామ పంచాయతీ రాజ్యం కాదని తెలియజేస్తున్నాను. Administrative control, confidential report వ్రాసే దానికొరకు సర్‌పంచ్‌కు అధికారం ఉన్నపుడు executive officer ఆ విధముగా పని చేయడానికి అవకాశం లేదని మంత్రిగారు పదేపదే చెప్పారు. ఈ చర్చల సందర్భంలో ఏ రీతిగా executive officers కు చాల అధికారాలున్నాయో, ప్రతిదానికి అడ్డువచ్చే దానికి ఎంత అవకాశమున్నదో మంత్రిగారికి తెలియజేశాము 5-ఏండ్లదాకా చేస్తామన్నపుడు right of recall ఉండవలసినది. అంగీకరించి ఉంటే బాగుండేది. ఆది కూడ అంగీకరించలేదు. ఏమైనా ఈ బిల్లులో 3 ప్రధానమైన అంశములతో ఏ మాత్రముకూడ ప్రభుత్వం అంగీకరించడానికి తయారుగాలేదు. ఆ దృష్టితో చూచినప్పుడు ఈ పంచాయతీలు ఎంత నవ్యముగా పనిచేయాలని అందరి సహకారము తీసుకోవాలని వారు కోరుతున్నారో, ఈ institutions structure లో ఉన్న ఈ లోపాలవల్ల గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని దామాషా వోటింగ్ పెట్టని కారణంచేత, executive officer సర్‌పంచ్‌కి లోబడి పనిచేయవలసి ఉంటుందని ఖచ్చితముగా పెట్టకపోవడంవల్ల, ఈ right of recall కానివ్వండి లేక గ్రూపుల గురించి కానివ్వండి మరింత స్పష్టముగా లేకపోవడంవల్ల అనేక సందర్భాలలో supersede చేసేదానికో సంగాని Commissioner కు, Government కు అధికారాలు తీసుకోవడంవల్ల ఇటువంటి కొన్ని లోపాలు ఉండటంవల్ల ఈ గ్రామపంచాయితీలు నిజంగా మంత్రివర్గం ప్రభుత్వం ఆశించిన రీతిగా, మన ప్రజలందరికుకూడ,గ్రామ సమస్యలకు సంబంధించి

కాని రెవిన్యూలో 8 వ వంతు పంచాయతీలకు ఇస్తే ఆదాయం వస్తుంది. పంచాయితీలను అటానమస్ బాడీస్‌గా తయారుచేస్తున్నామని చెప్పినప్పుడు వాటికి సరిపోయినంత ఆదాయం కల్పించాలి, ఏదో సెస్‌లో భాగం అన్నంతమాత్రాన ఆదాయం ఉండదు. రెవిన్యూలో వాటా ఇస్తేనే ప్రతి గ్రామంలోను కొద్దిగా పనులుచేసే దానికి వీలవుతుంది కాబట్టి రెవిన్యూలో వాటా ఇచ్చేదానికి పూనుకుంటారని ఆశిస్తున్నాను. 12½% ఇవ్వాలని మద్రాసు యాక్టులో ఉన్నది. ఆ విధంగా ఎందుకు మంత్రిగారు చేయలేదో తెలియదు. ఇప్పుడైనా ఆదర్శప్రాయంగా దానిని తీసుకొనివస్తారని ఆశిస్తున్నాను.

డా. యం చెన్నారెడ్డి: అధ్యక్ష, ఈ బిల్లు ఇంత దీర్ఘంగా ఉండి, ఇన్ని వివరాలతో కూడినటువంటిది గత ఒకవారము రోజులు ఈ House ముందు చర్చింపబడి, చివరకు దీనిని అంగీకరించినందుకు నేను గౌరవ సభ్యులందరికి నా హృదయ పూర్వకమైన కృతజ్ఞత తెలుపుకొంటున్నాను. ఇంతకుపూర్వము గత రెండు సంవత్సరములనుంచి కూడా దీనిమీద అనేక సందర్భాలలో చర్చలుజరిపి, తరువాత Joint Select Committee లో, Regional Committee లో అనేక మార్పులు చేయడానికి ప్రయత్నం చేసినాము. అయితే, ఇందులో ఉన్నటువంటి విషయాలు, పరిస్థితులు చూస్తే, ఇంకొక వారము రోజులు వ్యవధి ఇస్తే, ఇంకొక 200 amendments రావడానికి అవకాశము ఉన్నట్లుగా కన్పడుతున్నది. నిజంగా ఆ subject అటువంటిది కనుక దీన్ని గురించి ఎవరిని నిందించడానికి లేదు. ఇంత విశాలంగా, ఇన్ని వివరాలతో కూడినది కాబట్టే, ఈ రకమైన మనస్తత్వం ఉన్నది గాని మరేమీలేదు. అందుకనే ఏమైనా అంగీకరించకుండా ఉండడం తప్పనిసరి అయినప్పుడు, ప్రభుత్వము ఆ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చేయలేదని అనేటటువంటి మాట ఔదార్యంగా అర్థం చేసుకొంటే బాగుంటుంది గాని సంకుచితంగాను, లేక మరేమైనా కారణాలనుబట్టి చేయలేదనేటటువంటి ఆలోచనగాని, అనుమానంగాని ఎవరికీ ఉండకూడదని మనవిచేస్తూ ఈ సందర్భంలో 1, 2 విషయాలు ప్రత్యేకంగా చెప్పుతున్నాను.

మొత్తము village as a constituency చేయడం ప్రధాన విషయంగా భావిస్తున్నారే గాని, దానివల్ల చిక్కులు పోవు అనేటటువంటి మాట, పంచాయతీలకు, పంచాయతీ సమితులకు ఉండేటటువంటి పరిస్థితి ఉండేటటువంటి link అని నేను చర్చలలో మనవి చేసుకొన్నాను. పంచాయతీఎన్నికలమీద చాలా emphasis జరుగుతున్నదన్న విషయము Congress Party కూడా గుర్తించిందనే విషయము నేను మనవిచేశాను. అయితే అది ఏ విధంగాచేస్తే బాగుంటుందని, ఏ రీతిగా చేయడానికి

అనుకోవలసి వస్తుంది. నిజంగా ముఖ్యమంత్రిగారు ఈ portfolios మార్చే సందర్భం వస్తుందని అన్నప్పుడు, అత్యధికంగా నేను సంతోషపడినాను. ఏదో చారు చెప్పినట్లు 2 పంచాయతీ సమితులలో పక్షపాతము ఉన్నదని కాదు-కాని, ఇది తీరని బాధ, దీన్నిగురించి 400 మంది M. L. As కు Council సభ్యులకు, పంచాయతీ సమితి అధ్యక్షులకు వీరందరికి చెప్పుకొని చేసుకోవడం, అది normal గా ఉండే ఒక మనిషికి కష్టసాధ్యం అయిపోతుందనే బాధ నాకు కలుగుతున్నది. ఇది తప్ప, ఏదో 1,2 పంచాయతీ సమితులలో ఏవరో దెబరించినందువల్ల లొంగిపోయినాను అనేది మాత్రం సరిఅయినది కాదని మనవి చేసుకొంటూ, ఈ బిల్లు విషయంలో చాలామంది గౌరవసభ్యులు ఇచ్చినటువంటి సహకారానికి నేను వారికి కృతజ్ఞత తెలుపుకొంటున్నాను. ముఖ్యంగా, అధ్యక్షా, మీరు ప్రత్యేకించి నిన్న అడేపనిగా రాత్రి 8 గంటల వరకు బయటికికూడా పోకుండా, కుర్చీపైనే కూర్చొని ఇన్ని తీర్మానాలు, ఇన్ని amendments ను చేస్తూఉంటే, నిజంగా మీ ఓపికకు నేను జోహార్లు అర్పించాలని నాకు అనిపిస్తున్నది. మీరు చాలా నెమ్మదిగా ఈ బిల్లును pilot చేసి జాగ్రత్తగా సాగించినారంటే మిమ్మలను అభినందించక తప్పదు. అదే ధోరణిలో మా Department officers, Law Department officers, మరి ఇక్కడ అసెంబ్లీలో ఉండే ఆఫీసర్లు, చాలా శ్రద్ధ వహించి, ఈ బిల్లును సాగించడానికి వారు ఇచ్చిన సహకారమునకు వారికందరికీ నా కృతజ్ఞత తెలుపుకొంటూ, ఈ బిల్లును అంగీకరించాలని ప్రతిపాదిస్తున్నాను.

Mr. Speaker : The question is :

"That The Andhra Pradesh Gram Panchayats Bill 1963 as reported by the Regional Committee be read a third time."

The motion was adopted.

THE ANDHRA PRADESH COOPERATIVE SOCIETIES BILL, 1963,

(as reported by the Regional Committee)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : On a point of submission, Sir. ఈ బిల్లుకు general discussion కు ఒకమూడు రోజులున్నా, Business Advisory Committee లో fix చేసినట్లు ఉన్నది. ఈరోజు అప్పుడే 2 గంటలు గడిచిపోయింది. ఇందాక పంచాయతీ బిల్లు పరిస్థితి చూచిన తరువాత, ఈ time దీనికి సరిపోదని తోస్తున్నది. కాబట్టి ఈ time లోపల ఇవికాక

Sri K. Brahmananda Reddy : Sir, I beg to move :

"That the Andhra Pradesh Cooperative Societies Bill, 1963 as reported by the Regional Committee be read a Second time."

Mr. Speaker : Motion moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్ష, గత అయిదారు రోజులుగా తమతో సహా అందరు గౌరవ సభ్యులు ఎంతో ఓపికతో సుదీర్ఘ చర్చలు జరిపి గ్రామీణప్రాంతాలకు చాల ముఖ్యమైనటువంటి రాజకీయ వ్యవస్థకు సంబంధించిన బిల్లును ఇక్కడ ఆమోదించారు. మన శాసనసభ composition చూచినప్పుడు హెచ్చు భాగం దాదాపు నూటికి 90 వంతులు గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చినటువంటివారే. ఇప్పుడు నేను ప్రతిపాదించిన బిల్లు గ్రామీణ ప్రాంతంయొక్క లేక గ్రామీణ ప్రజలయొక్క ఆర్థిక సంక్షేమ వ్యవస్థకు చక్కని రూపము కల్పించేటటువంటి బిల్లు అని మనవి చేస్తున్నాను. పంచాయతీ బిల్లు గ్రామీణ ప్రజలకు ఎంత ఉపయోగమో, అంతకంటె కూడ ఒక విధంగా ఈ కో-ఆపరేటివ్ సొసైటీల బిల్లు ముఖ్యమైనటువంటిది. నేను ఇదివరకు చెప్పినట్లు, సహకారం అనేది సర్వరోగ నివారిణి అని మనవి చేశాను. నిజంగా, కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వాలుగాని, ద్వితీయ ప్రణాళికలోగాని, తృతీయ ప్రణాళికలోగాని, లేక వచ్చే పర్ణాళికలో కానివ్వండి, ఈ సహకారోద్యమానికి సాధ్యమైనంతవరకు ఎక్కువ మొత్తాలు కేటాయించుకొనడమేకాకుండ, ఈ వ్యవస్థకు మంచి పునాదులైన ఆర్థికంగా గ్రామీణ ప్రజానీకానికి—కేవలం భూమి ఉండేవారికే కాదు, ఇతరులకు కూడ—సహాయకారిగా ఉండాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాము. ఈ కో-ఆపరేటివ్ సొసైటీల చట్టం మద్రాసులో 1925, ఆ ప్రాంతాల్లో చేయబడిన చట్టం. తెలంగాణా ప్రాంతాలలోకూడ బహుశా 10.12, సంవత్సరాలపైకాలం క్రిందటనే చేసి ఉన్నటువంటి విషయం. చాలాకాలంనుంచి నేకు ముందు ఈ కో-ఆపరేటివ్ సంస్థలు నిర్వహించిన మంత్రివర్యులు అంతా పదేపదే ఈ కో-ఆపరేటివ్ చట్టములో, ఈ నూతన పరిస్థితుల దృష్ట్యా మార్పులు చేయాలనే సంకల్పంతో ప్రయత్నం చేశారు. అందుకని ఈ రోజు మీ ముందు ప్రవేశపెట్టబడిన ఈ బిల్లు కేవలం నేను హఠాత్తుగా ఆలోచించో, డిపార్టుమెంట్సు మాత్రమే ఆలోచించో, మీ ముందుకు తెచ్చిన బిల్లు కాదని మనవి చేస్తున్నాను. ఇదివరలోనే Cooperative Law పైన Expert committe ఒకటి కేంద్రప్రభుత్వంవారు constitute చేశారు. వారు ఆలోచించారు.

రిబేటుకు రిప్లై చెబుతాను. ఇప్పుడు ఎక్కువ టైము తీసుకోను. అయితే ఒక కంప్లైంట్—రిజిస్ట్రారుకు పవర్సు ఎక్కువ ఇస్తున్నారనే ధోరణి ఉంది. ఈ సందర్భంలో తమరు గమనించవలసినది—పేరు 'రిజిస్ట్రార్' అనిగాని ఇంకొకటిగాని పెట్టండి, ఇబ్బంది లేదు. ('రిజిస్ట్రారు' అనే పేరుకు అలవాటుపడినాము కాబట్టి అది ఇందులో పెట్టుకున్నాము) అయితే ఏదో ఒక ఏజన్సీ ఉండాలికదా : ఇది ముఖ్యంగా గమనించవలసిన పాయింట్, ప్రతి సెక్షన్‌లోను ఈ పేరు ఉన్నది కాబట్టి, omnipotent, omnipresent అయిన ఒక స్వరూపాన్ని సృష్టించారనే భావం ఉంటుందేమో, అదికాదు. ఒక ఏజన్సీ ఉండాలన్నప్పుడు—కమీషనరు అనే పేరుతో ఉండవచ్చు. లేక Inspector of Local Boards అనే పేరు పెట్టవచ్చు. ఏదో ఒక ఏజన్సీ, చేసేది, ఉండాలనేది మనమందరం ఒప్పుకొనక తప్పదు. పోసీ రిజిస్ట్రారును తీసేస్తే ఆ పని మంత్రికి ఉండాలి కాని, మంత్రికి ఉండడం న్యాయం కాదు. ఉంటే దానికి అనేక ఆక్షేపణలు వస్తాయి. సహజంగా routine administration కు సంబంధించి మంత్రి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదనే అభిప్రాయం మీకు ఉన్నది. నాకూ ఉన్నది. కాబట్టి ఒక ఏజన్సీని create చేయాలి. తప్పులు జరుగుతున్నా, సరిదిద్దాలన్నా, అవన్నీ చూచి కార్యక్రమం సక్రమంగా జరుగుటకు ఉంచారు. అందుకని ప్రతి సెక్షన్‌లో రిజిస్ట్రారనే పేరు వస్తోందని, అత్యధిక అధికారాలు. ఇచ్చామని, అనే మాట మరచిపోవాలని మనవి చేస్తున్నాను.

ముఖ్యమైన రెండు మూడు విషయాలు చెప్పుతాను. మెంబర్‌షిప్ విషయంలో సభ్యులు చెప్పినది అంతా నేను అంగీకరించాను. కో ఆపరేటివ్ సంస్థలలోకి రావాలనే కోరిక ఉన్నటువంటి వారెవరికీ అడ్డు ఉండరాదు. ఇది ఓపెన్ ఎంట్రీ, అది సహేతుకం అనండి, నిర్హేతుకం అనండి ఇంతవరకు మనకు ఒక వాదుక ఉంది. ఒక కోఆపరేటివ్ సంస్థ ఒకరిచేతులలోకివస్తే రెండవవానికి అందులో స్థానం లేదు అనే మాట ఉంది.దానివి పోగొట్టాలనే ఉద్దేశ్యంతో కోఆపరేటివ్‌సంస్థలలో సభ్యులుగా చేరటానికి ప్రతి ఒక్కరికి అర్హత ఉండాలని శాసనసభ్యులు చెప్పినమాటను నేనుఒప్పుకున్నాను. "ఇదిగో-కారణాలు ఇవి అనితెల్పాలి: మూడు మాసాలలోపల కారణాలు చెప్పకపోతే" అటోమేటిక్‌గా-ఇప్పోఫేక్టో-ఆతడు మెంబరై పోతాడు అనికూడ సభ్యులయొక్క సలహా ప్రైన అంగీకరించటం జరిగింది. ఈబిల్లు శాసనమై అమలులోనికి వచ్చినతర్వాత,"వీరిని ఎడ్మిట్ చేయలేదు; వారిని ఎడ్మిట్ చేయలేదు;" అనేటటువంటిమాట సర్వసాధారణంగా రావటానికి అవకాశంలేదు. ఏవైనా ప్రత్యేకమైన కారణాలు, సహేతుకమైన కారణాలు ఉంటే తప్ప, అర్హత లేకపోతే తప్ప— "అతనిని బ్లాక్‌చేసినారు; ఆ సంస్థలో చేరటానికి అవకాశం లేకుండా చేసినారు" అనే మాట రాకుండా- మాకు చేతనైనంత వరకు అన్ని కట్టుదిట్టాలు చేసినాము. ఈ కో-ఆపరేటివ్ సంస్థలతో ఒక చిన్న

జరిగింది అని మనవిచేస్తున్నాను. రీజినయల్ కమిటీవారు రెండుసక్రమమైనసలహాలు ఇచ్చినారు. అవికూడఒప్పుకొన్నాము అవి యీబిల్లులో ఇమడ్చటం జరిగింది. ఈసంస్థ నుంచిఇంకొకరు వచ్చేటప్పుడు కూడా యీయిక్స్ ఇవ్వటంలేదు ఈ హేడింగ్‌ఓవర్- అన్న విషయంలో కష్టంగా ఉంది ; యిక్స్ ఇవ్వకుండా పరుగెత్తిపోతే ఎందుకు రిజిష్ట్రార్‌కు అధికారంలేదు ? నూతనంగా అధ్యక్షుడు వచ్చినపుడు నిష్ప్రయోజనము అవుతున్నదని ఒక పెద్ద కంప్లెయింట్ ఉన్నది. అది కొంతవరకు నిజము కూడ. దానికికూడ మనం పీనల్‌క్లాజు ఒకటి పెట్టి ఆటువంటిది. ఒఫిషియల్ అని- సభ్యుల యొక్క సలహాపైన- యీ బిల్లులో ఏర్పాటుచేసుకొన్నాము. సూపర్‌సెషన్ వ్యవహారంలో- (మన ప్రక్కన ఉన్న రాష్ట్రాలను కంపేర్ చేసుకొంటే-) మన జాయింట్ సెలక్ట్‌కమిటీ ఇచ్చిన సలహానుబట్టి వారి పీరియడ్‌ను రెడ్యూస్ చేయటం జరిగింది. మేనేజింగ్‌కమిటీకి ఎంతవరకు హక్కులు, అర్హతలు, ఉండాలి ? జరనల్‌బాడీకు ఎంత వరకు హక్కులు ఉండాలి ? జరనల్‌బాడి సుప్రీమ్ అథారిటీ అన్న విషయం- కొన్ని డివిజన్ ఆఫ్ ఫంక్షన్స్ బిట్వీన్ దెమ్- ఇవన్నీ బాగా క్లియర్‌గా డిఫైన్ చేశాము. ఇంకా అనేకమైన విషయాలు ఉన్నవి. ప్రతి ఒక క్లాజుకు వచ్చిన అమెండ్‌మెంట్స్ బట్టి అప్పటికప్పుడు ఉన్న విషయాలు మనవిచేస్తాను. ఇంత గ్రౌండ్‌వర్క్ అయినతర్వాత, ఇన్నిబాడీస్‌తో మనం సుదీర్ఘంగా చర్చ చేసుకొన్న తర్వాత, సాధ్యమైనంతవరకు మంచి వ్యూపాయింట్స్‌ను ఎకామిడేట్ చేసుకోవాలనే దృష్టితో- అప్పటి పరిస్థితిలో దీనికి మంచి స్వరూపం ఇచ్చామనే అభిప్రాయం నాకు ఉన్నది. జాయింట్ సెలక్ట్ కమిటీలో నాకు సంపూర్ణసహకారం ఇచ్చి, వారికి ఉన్న అభిప్రాయాలు ఖచ్చితంగా చెప్పి, ప్రభుత్వానికి నబ్బజెప్పి అనేక మార్పులు చేసినందుకు కూడ వారిని అభినందిస్తున్నాను. నాకు ఇచ్చిన సహకారానికి వారికి కృతజ్ఞత తెలుపుతూ యీ బిల్లును నేను ప్రతిపాదిస్తున్నాను.

•

Mr. Deputy Speaker : I have to announce to the House that the latest hour for the receipt of amendments to the Andhra Pradesh Co- operative Societies Bill, 1963 as reported by the Regional Committee is 12 Noon on 29–12–1963.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్ష, మంత్రిగారు యీ బిల్లుప్రవేశపెడుతూ, ఇంతకు ముందు గ్రామ రాజకీయ జీవితాన్ని, గ్రామ జీవితాన్ని బాగుచేయటానికి పంచాయితీబిల్లు ప్రవేశపెట్టటం జరిగిందని, ఇప్పుడు గ్రామ ఆర్థిక జీవితాన్ని బాగు చేయటానికి యీ బిల్లు తీసుకవస్తున్నామని చెప్పారు. ప్రధానంగా యీ ప్రజాశీక

poorer people కు గ్రామీణ ప్రజానీకానికి తప యిష్టం వచ్చినట్లుగా తమ భవిష్యత్‌ను రూపొందించుకొనడానికి, ఆర్థిక వ్యవస్థ రూపొందించుకొనడానికి తగిన స్థానం ఈ బిల్లులో కలుగజేస్తున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. మంత్రిగారు ప్రవేశపెట్టేటప్పుడు చెప్పారు, దీనిలో ప్రధానమైనది సొసైటీల నిర్మాణం అని, ఆ సొసైటీలయొక్క నిర్మాణంలో చాల అనుమానాలు ఏర్పడుతున్నవి. 10 మంది సంతకాలు చేసి ఒక సొసైటీ నిర్మించడానికి అవకాశం ఉన్న దని clause 7 లో చెప్పారు. మంత్రిగారు అనవచ్చు, ఒక గ్రామానికి ఒక సొసైటి పెట్టమని అందరు అడుగుతున్నారు. అలా కాదు, నేను పెట్టినదానిలో 10 మంది సంతకాలు చేసి ఒక సొసైటి స్థాపించుకొనడానికి అవకాశం ఉన్నది. "Not less than ten" అని దానిలో పొరంభించవచ్చుగదా అని వారు చెపుతున్నారు. ఇక్కడే నేను మంత్రిగారితో differ అవుతున్నాను. ఆంధ్రరాష్ట్రంలో 3 కోట్ల 60 లక్షల మంది జనాభా ఉన్నారు. అందులో సగం మంది minors గా తీసివేసినా కోటి 80 లక్షలమంది ఉంటారు. 10 మందితో start అయితే కోటి 80 లక్షల మందికి 1 లక్ష 80 వేల సొసైటీలు నేను పెట్టగలుగుతానా అని రిజిస్ట్రారుగారు అడుగుతారు. అందుకని పెంటనే riding clause ఒకటి పెట్టారు. If the Registrar is satisfied అని clause 6 లో 10 మంది తో సొసైటి పెట్టవచ్చునన్నారు clause 7 లో Registrar satisfy అయితే నే అని చెప్పారు. Registrar ఎప్పుడు Satisfy అవుతాడు? ఒక గ్రామంలో సొసైటీకి, పదిమంది చొప్పున, 40 మంది సంతకం పెట్టి 4 అప్లికేషనులు పంపించారు అనుకోండి, అటువంటప్పుడు Registrar ఏ 10 మందిని consideration లోకి తీసుకొని society ని register చేస్తాడు అని అడుగుతున్నాను. ఇది Registrar కు పూర్తి powers యివ్వడంగాదా? 1924 లో pass అయిన societies Act ఉన్నది. అదే యిప్పటివరకు ఉన్నది, ఎన్ని కుంభకోణాలు జరిగినాయి. ఏ విధంగా అధికారం వినియోగించబడింది, అధికారంలో ఉన్న పార్టీ బలపడడానికి సొసైటీలు ఎలా సృష్టించారు, ఎలా వాటిని చేశారు అనేది మనకు చరిత్ర ఉన్నది. మళ్లీ అటువంటి ప్రమాదం ఈ sections రెండింటివల్ల రాదా అని అడుగుతున్నాను. 10 మంది సంతకాలు చేస్తే సొసైటి ఏర్పాటు కావచ్చునని ఒకచోట చెపుతున్నారు. If the Registrar satisfies అని రెండోచోట చెపుతున్నారు Society ని పెంటనే register చేయాలని అంటే తనపై అధికారులకారకో లేకపోతే ఎవరికొరకో ఒకరికొరకు చూసి వచ్చిన అప్లికేషన్‌లలో దేనిని పరిశీలించాలని ఆలోచించడం జరుగుతూ ఉంటుంది. ఈ క్లాజువల్ల ఎక్కువ సొసైటీలను organise కావడానికి అవకాశం ఉన్నదా లేక అధికారం అంతా Registrar చేతిలో ప్రభుత్వం చేతిలో పెట్టుకొనడానికి ప్రయత్నం

వారు తమ discretion ఉపయోగించేటప్పుడు దీనిలోఉన్న political factors ను కూడ ఆలోచించడానికి ప్రయత్నం చేస్తారు. అధికారంలో ఉన్న పార్టీ లనయొక్క power ను జాగ్రత్తపెట్టుకోడానికి, పై చెయ్యిగా పెట్టుకోడానికే ఈ సొసైటీల నిర్మాణంలో చేసేటటువంటి ప్రయత్నం తప్ప మరేమీ కాదు. అందువల్ల దీనిని మార్చవలసిన అవసరం ఉన్నది. ఈవిషయమే నేను Select Committee Stageలో కూడ చెప్పాను. అక్కడ మంత్రిగారు యిది నిజంగా ఆలోచించవలసిందే లన్నారు. ఆలోచిస్తానని చెపుతూనే వారు తిరిగి నన్ను ప్రశ్నపేయడం ప్రారంభించారు. మేము చాల ఉదారంగా ఉన్నాముగదా : నీవు గ్రామానికి ఒకటి ఉండాలని అంటున్నావు, నేను ప్రతి 10 మందికి ఒకటి ఉండాలని చెపుతున్నాను. నీకన్న నేనే liberal గా ఉన్నానేమో ఆలోచించమని నన్ను ప్రశ్నించారు. ఏమైనా దీనిని తిరిగి ఆలోచిస్తారని. దీని అనుభవం మనకు చాల ఉన్నదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంకో విషయంకూడ చెప్పారు. రెండు సంఘాలు ఉన్నవి. ఈరెండు సంఘాలు విడిపోవడం అనే సమస్యకూడ ఈ నాడు వస్తున్నది. Large sized Societiesఎన్ని పెడతారు Rural Banks ఎన్ని పెడతారు అని కేంద్రప్రభుత్వం మనమీద ఒత్తిడి తీసుకువచ్చారు కాబట్టి పెట్టాము అన్నారు. అది function చేయలేదు మారుస్తాము అని చెప్పారు. మళ్ళీ కేంద్రప్రభుత్వమే ఇంత పెద్ద సొసైటీస్ ఉండనవసరంలేదు, సొసైటీలేని గ్రామాలు యిబ్బంది పడుతున్నాయి కాబట్టి మార్చవచ్చును అన్నారు. వయబుల్ యూనిట్స్ అని పేరు పెట్టారు. 1000 మంది జనాభా ఉంటే ఒక సొసైటి అని చెప్పారు. ఇప్పుడు ఉన్న గ్రామాలలో మార్పాలి అని ముందుకు వస్తున్నారు. మార్చడానికి sections లో కొన్ని provisions పెట్టారు. Quorum అని నిర్ణయించారు. 2/5 th quorum అన్నారు. అందులో 2/3 rd తీర్మానం pass చేయాలని చెప్పారు. నేను మంత్రిగారికి ఒక ఉదాహరణ చెబుతాను. బంటుమిల్లి సొసైటీలో, Rural bank లో 4 వేలమంది సభ్యులు ఉన్నారు షుమారు 16 గ్రామాలు ఉన్నాయి. దానిలో ఏమైనా మారాలి అంటే 1566 మంది సమావేశం కావాలి. 1044 ఓట్లు రావాలి. అప్పుడే ఆ సొసైటి bifurcate అవడానికి అవకాశం ఉన్నది. ఇది సాధ్యం అవుతుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఏ గ్రామానికి ఆ గ్రామం ఎన్నికలు జరుగుతాయి. ఒకచోట సమావేశం కావాలి ఆ సమావేశంలో యిటువంటి తీర్మానం చేయాలి అట్లా విడిపోవడానికి అవకాశం యివ్వాలి అని అంటే ఇది సాధ్యం అవుతుందా అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. నేను Select Committee stage లో కూడ చెప్పాను. ఇది అసాధ్యమైన విషయం. ఏ గ్రామంలో అయితే సొసైటి ఉన్నదో ఆ గ్రామం అవసరంగా కొన్ని benefits పొందడానికి అవకాశం ఉన్నది. అందువల్ల ఆ గ్రామము

యీ విషయాలను చెప్పవలసిందిగానే ను అడిగాను. తమకు అన్యాయం జరిగిందని ఎంతమంది యీ విధంగా చెప్పుకుని న్యాయం పొందడానికి అవకాశముంటుందని నేను అడుగుతున్నాను. నా అనుభవంలో యిది ఎక్కువ వుపయోగపడలేదు. దీనిని మార్చ వలసిన అవసరంవున్నది. 20 ఏళ్లదాటిన, అంచె మెజారిటీ వెళ్ళిన ప్రతివారూ యిందులో సభ్యులు కావడానికి అవకాశం వుండాలి. ప్రతియింటి యజమానికీ సొసైటీలో సభ్యత్వం వుండాలి. లేకపోతే యీ సొసైటీలు నామమాత్రంగానే వుంటాయని, ప్రజలకేమీ వుపయోగపడవని మనవిజేస్తున్నాను.

మంత్రిగారు తమ వుపన్యాసంలో మొదటనే చెప్పారు-ప్రతిసారీ 'రిజిస్ట్రార్రు, రిజిస్ట్రార్రు అని అనవద్దు' అని, కాని వారికి యిచ్చిన అధికారాలనుబట్టి వీరిని ప్రతిసారీ తలచుకొనక తప్పడంలేదు. ప్రతిచోట రిజిస్ట్రార్రుకు అధికారాలు యిచ్చారు. రిజిస్ట్రార్రును 'సెటు-గాడ్' క్రింద తయారుచేసి కూర్చోబెట్టారు. అప్పీలు చేసుకున్న తర్వాత వీరు ఆ సొసైటీని కారణాలు అడుగుతారు. ఈ ప్రొసీజర్‌ను త్వరితంగా నెరవేర్చడానికి మెషినరీని ప్రత్యేకంగా యిచ్చారా అని అడుగుతున్నాను. దీనినిగూర్చి ప్రభుత్వం ఆలోచించాలి. రిజిస్ట్రార్రుకు ఎందుకు యిన్ని అధికారాలు యిస్తున్నారో తెలియదు. ఈ సందర్భంలో యింకొక విషయంకూడా చెప్పాలి. ఒక గ్రామంలో రెండు, మూడు నాన్ క్రెడిట్ సొసైటీలు వున్నందువల్ల వచ్చేనష్టం ఏమిటి? ఎవరికి వారుగా పనిచేసుకుంటూ వారు జీవిస్తారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఎందుకు అభ్యంతరంవుండాలో నాకు అర్థం కావడంలేదు. క్రెడిట్ సొసైటీలను, నాన్-క్రెడిట్ సొసైటీలను విడివిడిగా చూడాలని, గ్రామాలలో యివి ఎక్కువ సౌకర్యాలను కలిగించే పద్ధతిలో వుండేట్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని నేను కోరుతున్నాను.

తరువాత, ఎలక్షన్స్‌గూర్చికూడా మంత్రిగారు చెప్పారు. మొదట డ్రాఫ్టుబిల్లును తయారు జేసినప్పటి పద్ధతికి, ప్రస్తుతం చెబుతున్న పద్ధతికి మార్పువున్నది. మంత్రిగారు ఆ విధమైన మార్పు ఎందుకు తీసుకువస్తున్నారో తెలియదు. బైలాస్‌లో అన్ని ఏర్పాట్లు చేస్తామంటున్నారు. అధ్యక్షుడే కుర్చీలో కూర్చొని ఎన్నికలు జరపాలనడం, అందులో అతను విఫలమైతే, సరియైన సమయంలో చేయకపోతే డిస్‌చార్జ్ చేయాలని సూచించడం జరిగింది. మంత్రిగారు దీనిని అంగీకరించలేదు. ఎక్కడయినా తగాదాలువస్తే అక్కడ జరిపే అధికారాన్ని ప్రభుత్వం చేజిక్కించుకుంది. అది బిల్లులో ఎక్కడ వున్నదో నాకు కనపడలేదు. అది చర్చలలో వచ్చింది కాని, ఎవరూ అంగీకరించలేదు. 17 వేలకు పైనవున్న పంచాయతీ ఎన్నికలు సక్రమంగా జరుపుకుంటున్నప్పుడు ఆ పద్ధతిలోనే పీటి ఎన్నికలుకూడా జరపడానికి ప్రభుత్వానికి అభ్యంతరం

క్రిందనేవుంది. ఒక సొసైటీ మేనేజిమెంటు బాగా లేకపోతే సూపర్‌సీడ్ చేయవచ్చు; మూడు సంవత్సరాల వరకు. ఈ మధ్యలో పరిస్థితులు బాగుపడ్డాయంటేకూడ ఆ అధికారం మూడు సంవత్సరాలవరకు రిజిస్ట్రారు చేతిలోనేవున్నది. అక్కడక్కడ వున్న అధికారాలన్నికూడ క్రోడీకరించి యిందులో పెట్టారు తప్పఅంతకంటె ఏమీ లేదని మనవి చేస్తున్నాను ఈ సూపర్‌సెషన్ క్లాజుకూడ ప్రమాదంగానే వుంటుంది. ఇది వరకు ఇట్టి అధికారాలులేవు. పూర్వం రిజిస్ట్రారుగారు చేసిన యాక్ట్సును హైకోర్టుకువెళ్ళి స్ట్రిక్చర్స్ పాస్‌కావడము కూడ మనకు తెలుసు, సెంట్రలు బాంక్సు నిర్వహణ సక్రమంగా లేదని సూపర్‌సీడ్ చేసినప్పుడుగాని, మార్కెటింగ్ సొసైటీని సూపర్‌సీడ్ చేసినప్పుడుగాని ప్రభుత్వానికి వ్యతిరేకంగానే జడ్జిమెంటులు రావడం మనకు తెలుసు. ఈనాడు అటువంటి యిబ్బంది వస్తుందని ప్రభుత్వానికి అధికారం వుంచుకున్నారు రిజిస్ట్రారు చేసినదాంట్లో ఎక్కడైనా పొరపాటువుంటే ప్రభుత్వం తమకు అపీలు చేయించుకొని సరిచేయవచ్చునని వున్నది. ప్రభుత్వం ఆర్బిట్రరీ అధికారాలు తీసుకుంటున్నదనడంలో సందేహంలేదు. అన్ని ఎన్నికలు కూడ సీక్రెట్ బాలెట్‌లో జరగాలని తెస్తున్నాము. కో-ఆపరేటివ్ సంస్థలలో కూడ సీక్రెట్ బాలెట్ పద్ధతిలోనే ఎలక్షనులు జరపాలని చెప్పాము. ఈ రిపోర్టు 125 వ పేజిలో వుంది. చర్చించాము. తిరిగి చర్చిద్దామనుకున్నాము కాని తిరిగి చర్చించినట్లు ఎక్కడా లేదు. జిల్లా బ్యాంకు ఎలక్షనులు, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఎలక్షనులుగాని, స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుల ఎలక్షనులుగాని సీక్రెట్ బాలెట్ పద్ధతిలో జరుపుతామని చెబుతూ అది రూల్సులో చేస్తామంటున్నారు కాని యిందులో తేలేదు. ప్రిస్క్రైబ్డ్ అన్నారు ఏ ప్రిస్క్రిప్షన్ క్రింద వెడుతుందో తెలియదు కాని ఇక్కడ ఎలక్షనుల గురించి స్పష్టంగా చెప్పలేదు. అన్నిచోట్లకూడ—జిల్లా, తాలూకా లెవెల్‌లోను, ఎపెక్స్ బ్యాంకులకు, క్రింది స్థాయిలో వున్నవాటికి అన్నిటికీ కూడ సీక్రెట్ బాలెట్ పద్ధతే పెట్టితే ఎవరైనా తమ అభిప్రాయం స్వేచ్ఛగా చెప్పుకోడానికి అవకాశం వుంటుంది ఇది డబ్బుతో కూడిన సమస్య, చాలా జాగ్రతగా వుండాలని మంత్రిగారు చెబుతున్నారు. ఆ జాగ్రతలలో యిదికూడ ప్రధానమైనదిగానే భావించి చేయాలని కోరుతున్నాను. సెలక్టు కమిటీలో ఎవ్వరూకూడ 2 టరమ్సు కంటె ఎక్కువ వుండకూడదని మాకంటె ముందు మంత్రిగారే అంగీకరించారు. ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు, ఎం. పి. లు కో-ఆపరేటివ్ సంస్థలలో కూడ వుండకూడదని కో-ఆపరేటివ్ సొసైటీలకు సంబంధించిన కాన్ఫరెన్సులో తీర్మానం చేశారు. కో-ఆపరేటర్స్ అంతా సమావేశమై ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు, ఎం. పి. లు పాల్గొనకూడదని తీర్మానించారు. గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా ప్రవేశపెట్టితే దానిని మంత్రిగారంగీకరించారు. మళ్ళా ఎందుకోగాని అంగీకరించలేదు

పడుతుంది. ఈ చట్టాలు భూమి ఉన్నవారికి డబ్బు ఉన్నవారికే ఉపయోగపడుతున్నాయి కాని భూమి లేని వ్యవసాయకూలీలకు, పేదప్రజలకు ఉపయోగపడడం లేదు. ఇదివరకు వారికి ఎటువంటి అవకాశం లేకుండా ఉన్నట్లే క్రొత్త బిల్లులోకూడా అట్లాగేఉన్నది. మంత్రిగారు ఈ విషయం చూడనే లేదని చెప్పక తప్పదు. Collective farms, అనేక labour cooperative societies organise చేస్తున్నారు. వీటి విషయంలో ఏ మాత్రం ప్రోత్సాహం కావడం లేదని చెప్పాలి. కేంద్రప్రభుత్వ మంత్రులు మన మంత్రులు అనేక చోట్ల చెబుతూంటారు అన్ని రకాలైన సొసైటీలను పెట్టాలని అంటూంటారు. కాని అనుభవంలోను, ఆచరణలోను చూస్తే లేదరు సొసైటీలను ప్రోత్సహించడం కాని వారికి సక్రమమైన ఆర్థిక ప్రతిపత్తి చేకూర్చడం కాని జరగడం లేదు అనేక చోట్ల వ్యవసాయ కార్మికులు, ఇతర వృత్తులు చేసేవారు వేరే సొసైటీలు పెట్టండి, మేము ఇతర కంట్రాక్టర్ల వద్ద పని చేసే కంటె మేమే చేసుకుని ఆ లాభం మేమే అనుభవిస్తాము అంటున్నప్పటికి అటువంటి సొసైటీలు పెట్టడానికి ప్రభుత్వం ముందుకురావడంలేదు. ప్రజలేముందుకు వచ్చినా వారిని ప్రోత్సహించడంలేదు. ఏవిధమైన ఆర్థిక సహకారం చేయడానికి ప్రయత్నము చేయడం లేదని చెప్పక తప్పదు ఈ non-credit societies విషయంలో దృష్టి కేంద్రీకరించ వలసిన అవసరం ఈనాడు ఉన్నదని అట్లా చేసినపుడే దేశంలోని పేద వారి భవిష్యత్తు ఆలోచించడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను land mortgage bank విషయంలో రెండు చట్టాలున్నాయి- కోఆపరేటివ్ యాక్టు ఒకటి, లాండ్ మార్ట్ గేజ్ యాక్టు ఒకటి, ఈరెండు కలిపారు. General provisions ఇవే అమలు జరుగుతాయి. యని చెప్పారు. దాని ఎన్నికలు ఎట్లా జరుగుతాయి, ప్రాథమిక సంఘాల సభ్యత్వం ఇవన్నీ లోతుగా పరిశీలన చేయలేదేమో అనిపిస్తుంది. ఇవన్నీ మంత్రిగారు పరిశీలన చేయవలసిన అవసరంఉందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Dasaratharama Reddy (Kovur): Mr. Speaker, Sir the co-operative movement is a voluntary organization and it functions on a democratic nature. It has got self-reliance and depends to function on its own resources mainly. It was with this object that the co-operative institutions have been introduced into this country. Later on, it was found necessary to bring them all under some constitution. In certain countries, there is co-operative law and in certain other countries it does not exist, but

Government. Therefore, now there is a policy which has to be adopted by every State namely that there should be not more than one co-operative society in every village. Therefore, it is not proper to suggest that every 10 persons should be enabled under law to organize a society for themselves. The only thing that is now made in this is that 10 persons can apply for registering a society. That is entirely different from saying that any 10 persons can organize a society. For the purpose of application, 10 persons have to apply to the Registrar. They should subscribe their names, they should all be majors and if they satisfy the other requirements like share capital, viability and all that, the Registrar is competent and indeed he is almost compelled - he has no option to reject unless the basic requirements are not satisfied - to register the society.

It is again provided that all the adult population in the village or all the agricultural families in the village would be entitled, as of right, to come in as members. I do not see how it in any way interferes or prohibits the admission of any one person in the village who is an adult, who is an agriculturist, from coming in and claiming, as of right, to become a member. No doubt, my learned friend from the Opposition side has stated that really it does not help any one to become a member ; on the other hand, the only provision is that if he applies and if that is not admitted, he must prefer an appeal, and therefore it will be a very long process and in effect he will not be having the benefits of this admission. But the other alternative that is provided here is that every one can become a member : more than that, no one can be compelled to become a member. As I have already stated, this is a voluntary organization. Further, membership will entail payment of subscription. He must take certain shares. He must become eligible for certain rights. He must have certain property and if he has no property he

many seasons and there may be crop failures due to vagaries of seasons and all that. For this purpose again, to enable the societies to function efficiently and to meet these losses, it is provided that every State Government shall contribute to the village society a special bad debt reserve. This will enable the society to off-set its losses by getting these contributions from the State Government. Therefore, my submission is that the very emphasis now is that all poor people, irrespective of their own share of land, if they have got trustworthy purpose, if they have got purpose for production and all that, they are entitled to get, on the basis of the lands that they are going to cultivate, a reasonable amount which will meet the expenses of cultivation and also sometimes their own maintenance. Therefore, the present policy is to help a person who has no property, to take him into the co-operative fold and to provide the society such amounts to off-set the losses Therefore, the first point that has been stated is that there is no provision for all members to organize themselves into a co-operative society, to get themselves admitted into the society, to have the benefits of the national policy and to have sufficient monies available to them for production purposes is not at all tenable.

Then, with regard to division and amalgamation, sometimes it becomes necessary to divide and secede; sometimes it also becomes necessary to amalgamate. Now, provision has been made under Section 13 for such purposes. If on a voluntary basis, an amalgamation or division is considered desirable, then with the previous consent of the Registrar, it is provided that such a thing could be done; otherwise if the provision is immediately a division of the society is desired it does not merely mean a resolution. A division of the society means it must divide its assets, its share capital and its reserve funds and it must also make new provision for the discharge of the

any State efficiently they need not be interfered with. If, however, their working is not sound and their working is not in the interests of the component members, then every member would be entitled to express his desire and that expression could be worked out under Section 13 by asking for a division, but if it is not accepted by the majority, then the Registrar, if he is satisfied that in the interests of the co-operative movement or in the interests of the villagers that such division is necessary, under Section 15, he is given power to act. It is not as if the Registrar is given autocratic power to amalgamate two societies or bifurcate a society. It is clearly stated that it must be in the intersts of the villagers and the co-operative movement and the policy in general. Therefore, my submission is, if a society wants to separate itself from a large-sized society, normally it should be accepted and Registrar should see that the separate entity comes into existence. This was accepted by all persons, but the question was how to affect it. The manner in which it could be enforced, the manner in which it could be provided by law has been thought of and the persons who have taken part in the Select Committee also have expressed their opinion. The provision made in similar laws in Maharashtra and Madras and other places have been examined and we thought the best way in which we could give effect to it is by providing this.

Then in regard to elections, no doubt the Minister for Co-operation has been very emphatic in his opening remarks. When he discussed this subject with the members of the Select Committee, he expressed his personal view that the elections now conducted in the co-operative institutions are not all right, there are several malpractices and many persons try to get themselves elected. Therefore, he was emphatically of the view that an alternative might be provided and that there should be free elections. Again, several views were expressed. Some of

step in and conduct that election in a fair manner. It is not the intention of the Government or the language that has been suggested in this provision that the Government should at any time they like step in and conduct elections in a society. On the other hand, when normal elections are due for any society and there is an apprehension among a reasonable section of the members, they would be entitled to make a representation to the Government and if the Government believes that the apprehension is bona fide and the minimum number of persons have made the representation, they would step in and conduct the elections. Beyond that, the Government have no right to interfere in these elections. I, therefore, submit that these provisions are intended for the purpose of holding fair elections, and not for the purpose of interfering in the elections.

It has been stated that a person who is likely to be elected or who wants to come in as President should not preside and that what he is doing now is irregular and is likely to result in unfairness. That, no boubt, is true. The general law recognises that if a person is a candidate he ought not to preside and, if he should preside, he must be disqualified and his election must be set aside. Therefore, it is not correct to state that a person can be candidate and can at the same time preside and coduct the election to his own advantage.

In regard to supersession, it has been stated that the Registrar has been given certain powers, that sometimes for no just cause supersession is resorted to and sometimes though for very proper reasons supersession has to be resorted to, on account of other consideration, supersession is not resorted to. It is a serious matter. It is necessary that someone should have power. Recently, the Reserve Bank also has been examining this question. The Reserve Bank is now giving large credit to co-operative institutions.

but there was also a suggestion that a similar provision should be made. It is also true that the co-operators at a conference have decided that M.L.As., M.Ps., and M.L.Cs. should not be office bearers of the society. That also have been communicated to the Government. Government also was of the view that originally perhaps such prohibition could be made and it was accepted by the members that probably similar provision could be made in the Act. But later on, the Cabinet seems to have decided the entire matter. This is a voluntary organization. It cannot be said that it is on the same par with the Panchayat institutions. Therefore, Government cannot dictate and say that so and so cannot come in. On the other hand, it is considered that the association of these persons would be helpful to the movement and would strengthen the movement. Therefore, the Cabinet seems to have taken a decision or probably has come to the view that it would not be appropriate and it would probably be unconstitutional to state in the legislation itself that such a person should not be entitled to participation in the co-operative movement or become eligible for building any post in the movement.

Regarding land mortgage banks, my learned friend has stated that certain provisions have been brought in. They were under a separate Act. But now this is a consolidating Act and it is an entire Act for administering all the co-operative institutions-either it be a previously administered land mortgage bank or a co-operative society. New provisions have been made. Even after the matter has been discussed and certain provisions made, some suggestions have been made on behalf of the land mortgage banks from their own experience as to what is desirable to incorporate in this Act. The hon. Minister has also suggested them.

Due provisions have been made and as and when it is necessary to make any special provisions I am surt Government will provide them in the bye-laws to be framed, as it will not be appropriate to incorporate all of them in the Act itself.

There is yet another matter about which I should like to mention. In regard to deposits, sometime ago the Central Government has passed a Deposit Insurance Scheme under which deposits in commercial banks or schepuled banks have been guaranteed to a particular extent. Later, it was felt by the co-operators that the co-operative institutions not having similar guarantee may suffer in securing deposits of an adequate measure. Therefore they have brought before the Govrnment a request that they should guarantee these deposits. Government have considered the same, have also taken into consideration the scheme that was passed by the Madras Government and has given such guarantee. Subsequently objection has been taken by the Reserve Bank for giving such guarantee as being opposed to constitutional provisions. Thereafter, no doubt that was withdrawn. But the Reserve Bank itself is now considering as to how this scheme of insurance deposit could also be provided in co-operative institutions. That is under their consideration and I am sure that some suggestions would be made which may be examined by the State Government and if acceptable may be enforced in this State also to enable the co-operative institutions to get their deposits in ample measure.

In regard to Tribunals also, provision has been made. That is a new provision. Under this provision, a large number of grievances which the public may have can be discussed and decided by these tribunals. It is only in a very few matters which are purely of an administrative nature against the orders of the Departmental officers that Government have chosen to have its own right to interfeer

(d) that the proposed bye laws are not contrary to the provisions of this Act and the rules;

he may register the society and its bye-laws ..

Section 4: A society which has, as its main object, the promotion of the economic interests of its members in accordance with the co-operative principles,or a society established with the object of facilitating the operation of such a society, may be registered under this Act."

కొంతమంది కలిసి ఒక సంఘాన్ని పెట్టుకోవాలన్నా; ఒక సొసైటీలో చేరాలన్నా దానిని approve చేయుటకు ఎవరో ఒకరుండాలి. ఆయన ఆమోదించే ముందు ఆ సొసైటీ economic గా ఉంటుందో లేదో పరిశీలించాలి. ఏదో బోగస్ సొసైటీని ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం దగ్గర డబ్బు తీసుకొనాలని ఉన్నదా; లేక కొంత మంది ఆమాయకులైన సభ్యులను చేర్పించి నష్టం చేయాలని ఉన్నదో లేక సహకార ఉద్యమ objectives ఉన్నవా; అనే విషయాలన్నింటిని గురించి విచారణ చేసి సొసైటీని approve చేయకపోతే సహకార ఉద్యమం ముందుకు పోదు కాబట్టి ఇలాంటివన్నీ పరిశీలన చేసి ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా చూచుటకు, ఈ సొసైటీలు సక్రమంగా నడుచునట్లు చూచుటకు ఎవరోఒక అధికారి ఉండాలి. Registrar is all powerful అనందున వాటిని దుర్వినియోగం చేస్తారేమో అనే సందేహం ఉంది. కాని క్లాజు 124 ప్రకారం ప్రభుత్వానికి రికార్డు తెప్పించి చూచి వారిని శిక్షించే అధికారం ఉన్నది. ఇంతకు ఉన్న చట్టంలో ఎవరైనా ఒక సొసైటీలో చేరాలంటే ఆ సొసైటీ సభ్యులు చేర్చుకోనివ్వరు. ఇప్పుడు ఈ బిల్లు ప్రకారం ఇందులో చెప్పబడిన disqualifications లేకపోతే వారిని సొసైటీ తప్పకుండా చేర్చుకోవలసి ఉంటుంది. అందువల్ల ఇది suitable legislation అని నేను మనవి చేస్తున్నాను. Larger societies ఉంటే బాగుంటుందా; లేక చిన్నవి ఉంటే బాగుంటుందా క్లాజు xii లోను. అమాల్గమేషన్ గురించి. అలాగే డివిజన్ గురించి దానిలో provisions పెట్టారు Large scale societies బాగా పనిచేస్తవా; లేక small scale societies బాగా పనిచేస్తవా అనేది ఆ సొసైటీ సభ్యులపై ఆధారపడి ఉంటుంది వారి కార్యక్రమాలపై ఆధారపడిఉంటుంది. ఒక large scale societies లో ఒక పెద్ద village తోపాటు ఒక చిన్న గ్రామముంటే ఆ పెద్ద గ్రామం లాభపడి, చిన్నగ్రామం లాభపడకుండా చూస్తారు. అందువల్ల ఆ చిన్న గ్రామం వేరుపడడానికి హక్కు ఇవ్వడం లేదనే ఆరో..ణ విజం

మెంబర్లు election జరిపిస్తే impartial గా వుండదేమో కాబట్టి మనం All India policy కేతీసుకోవాలనిఅభిప్రాయపడి Joint Select Committee వారికి Chairman గారికి తెలియజేయబడింది.అయితే యీ విధంగా officials కి యీ powersను ఇచ్చినప్పుడు Registrar గారిని యింకా powerful చేస్తున్నామేమో అనే అనుమానం పడుతున్నాం. ఒకవైపున election జరిపితే impartial గా వుంటుందని అంటూ రెండవవైపున societies సక్రమంగా నడపడానికి ఎక్కువ powers యివ్వకూడదంటే దానికి దీనికి arguments సమంజసంగా వుండదు. అందుచేత ప్రభుత్వం యీ చట్టంలో రూపొందించిన విధంగా registrar గారికి ఎక్కువగా powers యివ్వడంలోనేమి, elections జరపడం విషయంలోనేమి, members అంగీకరిస్తారని నేను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. యల్. యన్. చౌదరి (చీరాల): అధ్యక్ష,మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ Co- operatives చట్టం పూర్వకాలంలో మన దేశసమాజంలో వ్రాతపూర్వకమైన చట్టం లేకుండానే ఆచరణలో సాధించబడిందన్న విషయాన్ని మనవిచేయదలచుకున్నాను. స్వతంత్రం వచ్చిన తరువాత యీ "సహకారాన్ని" చట్టరూపంలో మనం ప్రవేశపెట్టుకున్నాం. అయితే యీ చట్టం సర్వరోగనివారిణి అని మంత్రిగారు చెప్పారు. కాని యీ చట్టంవల్ల సర్వరోగాలు సమూలం కానడంలేదు, యీ చట్టంలో ఎప్పుడు చూర్పులు తీసుకొచ్చినప్పటికి రోగాలు మాత్రం కొత్తరకంగా పెరుగుతున్నాయి. నివారణకు తీసుకొనే చర్యలను మళ్ళి ఏదో రూపంలో తూట్లు పొడిచి యథావిధంగా వ్యక్తిగత విధానాన్ని కొనసాగించుకోడానికి, సహకార ఉద్యమాన్ని దెబ్బకొట్టడానికి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అందుచేత ఆశించినటువంటి చట్టం ఆచరణలో కనబడకపోయేసరికి ప్రజలలో అపోహలు, అనుమానాలు పెరుగుతున్నాయి తప్ప అవి ఏమాత్రం తగ్గడానికి అవకాశం రాలేదు. ఎండుపల్లనంటె ఎన్నాళ్ళుఉన్న మన తలుపులు మనం బిగించకుండా వుంటే గేటు పగలగొట్టి మరొక తలుపు వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్న వేగాని కనీసం ఆ విధంగా పట్టుబడిన వారిపై చట్టరూపంగా ప్రభుత్వం కఠినశిక్ష విధిస్తే ప్రజలలో ఒక విధమైన విశ్వాసం ఏర్పడుతుంది. అలా కాకుండా యీ సహకార చట్టం పరిధిలోనే, దానిరక్షణ క్రిందనే, దీనిని అడ్డంపెట్టుకొని కొంతమంది బహిరంగంగానే అక్రమాలు అనీతి జరుపుతూ మర్యాదపరులుగాను, పెద్దమనుష్యులుగాను ప్రజలముందు వ్యవహరిస్తున్నారు. వారి ముందే అవినీతి స్వేచ్ఛా విహారం జరుపుతున్నప్పుడు ప్రజలలో, సహకారం అంటె కొంత ప్రతికూలం వుందని నమ్మిక గలవారిలోనే కొంత అసంతృప్తి ప్రబలుతోంది. ధానిని అవకాశంగా తీసుకొనే యీ సిద్ధాంతం తత్వంమీద నమ్మకం కలిగినవారుకూడా

సొసైటీ పరిపాలనలో ఇబ్బంది కలుగుతుంది. ఇష్టము లేనటువంటివారు ప్రత్యేకంగా సొసైటీలు పెట్టుకుంటే మంచిది. గ్రామంలో ఒక పార్టీకాదు, 2 పార్టీలుకాదు, 3 పార్టీలుకాదు ఇంకా ఎక్కువ ఉండవచ్చు. ఇష్టమున్నవారందరు కలసి ఒక సొసైటీగా ఏర్పడుటకు అవకాశముండడం మంచిది. ఆ విధముగా చేసినపుడే సహకార ఉద్యమానికి దోహదమిచ్చినట్లు అవుతుంది. ముఖ్యంగా చేనేత కార్మికులలో సగ భాగము ఇప్పుడున్న చేనేత కార్మిక సంఘములో ప్రత్యేకమైన అభిమానం లేకుండుట చేత నిలిచిపోయి ఉన్నారు. అట్లాగే మిగతా పరపతి సంఘాలలో కూడా ఏకొద్ది మందో వాటిని స్వాధీనపరుచుకొని, ఎవరిని ఖాతరుచేయకుండా, వాళ్ళ పేరుతోనే ఎలెక్షన్‌లు నిర్వహించుకుంటూ సర్వాధికారాలు దక్కించుకుంటున్నారు, అదే ప్రకారంగా సర్వాధికారులు కావడానికి కూడ కారణం కొంతవరకు రాజకీయాల ఒత్తిడి అనవచ్చు. ఎందుచేతనంటే రాజకీయాలలో వారియొక్క బలము అవసరమని కాని మరొక విధముగా కాని వాళ్ళకు ఎప్పుడైతే ఇక్కడనుంచి ఆశీర్వచనము ఉన్నదో వారు ఇంకా ఇలాంటివి ఎక్కువ చేయడానికి, బలపరచుకోవడానికి, విజృంభడానికి అస్కారము కలుగుతున్నది. కేవలం రాజకీయ పరిధిలోనే ప్రోత్సహించకుండా, సహకార ఉద్యమ పరిధిలోనే ప్రోత్సహించినట్లైతే ప్రజలనుండి ఎక్కువ పోత్సాహం వస్తుందని నేను మనవిచేస్తున్నాను.

ఈ సహకార ఉద్యమాన్ని గురించి స్థూలంగా ఏదో మాట్లాడినప్పటికిని ఇది అనేక రంగములలో, వ్యవసాయ రంగములోకాని, పారిశ్రామిక రంగములోకాని మన దేశంలో ఉన్నటువంటి ఆర్థిక విధానాన్ని stabilise చేసుకోడానికి ప్రాముఖ్యత వుంది ఇది ఇప్పటికి మనము ఒక ప్రాథమికంగా తీసుకొని మాత్రమే పోతున్నారు. దీనిలోని మంచి చెడ్డలను, సవరించుకోకుండానే దీని అభివృద్ధిని, వార్త ఫలితాన్ని పూర్తి గమ్యాన్నికూడా ఇంతవరకు చేరలేకుండా ఉన్నారు. పరదేశాలలో కనుక చూసుకొన్నట్లయితే, మనకన్న కొంచెం అభివృద్ధి అయిన దేశాలలో చూసుకొన్నట్లయితే వ్యవసాయ రంగంలోను, పరిశ్రమలలోను కూడా ఈ Co. operative societies ద్వారానే అభివృద్ధిని సాధిస్తున్నారు. పెద్దపెద్ద establishments, పెద్దపెద్ద railway sidings, రైతు పండించేటటువంటి వస్తువులను process చేయడం consumer goodsగా తయారుచేయడం, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు పంపించడంవంటి పనులు చేస్తున్నాయి. రైతు ఆర్థిక విధానాన్ని stablise చేయగలుగుతున్నాయి. ప్రపంచంలోని export, import వ్యాపారము, వాణిజ్యము కూడ ఆ స్థాయిలో జరుగుతున్నాయి. మన Co-operativesకు ఇంకా ఆ తోహతు తీసుకొని రాలేదు. చేనేత పారిశ్రామికుల స్థితి ఎలా ఉన్నదో చూడండి. వారిపై

ఆదర్శంగా దానియొక్క ప్రతిఫలాన్ని, దానియొక్క లాభాన్ని మనము దేశానికి చూపించవచ్చు. ఇతర పరిశ్రమలలో కూడా ఆ రకంగా మార్గదర్శకంగా ఉండవచ్చు. అలాంటిదే ఈ శాసనములో చొప్పించే అవకాశముండాలి. సరిగా పనిచేయనివారిని శిక్షించడానికి అవకాశం తీసుకోవాలి ఎప్పుడైతే పట్టుకోడానికి నిబంధనలు పెడుతున్నారో వాళ్ళు దాటిపోవడానికి వెదుకుతున్నారు దాటివెళ్ళకుండా ముందుకు అడుగు వేసి గట్టిగా పట్టుకొని తీవ్రమైన చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వం వెనకాడవలసిన పనిలేదు. ఇలాంటి వారితో ఏదైనా ప్రభుత్వం విలబడుతుందని అనుకోవడం పొరపాటు. అలాంటివి అరికట్టిననాడే వాటిని అసహ్యించుకొనే ప్రజలే ఈనాడుప్రభుత్వం మీద వ్యతిరేక అభిప్రాయమున్నవారే రేపు ప్రభుత్వాన్ని అనుకూలించడానికి అవకాశం ఉంటుంది. వీరివల్ల ప్రభుత్వాలు విలబడుతాయి. ఇలాంటి వారిని ఏదో వదలివేస్తే ప్రభుత్వం నిలబడలేదేమోఅనుకోవడం చాల పొరపాటు. అలాంటి వాటినిగట్టిగా శిక్షించాలని అలాంటివారిని తీసివేసి ఆదరణ యోగ్యమైనటువంటి, వ్యవసాయ రంగములోగాని, పారిశ్రామిక రంగములోగాని, వ్యాపార రంగములోగాని అటువంటి వారిని ఏరివేయడానికి, ఏరివేసిన తరువాత గట్టిగా వారిని శిక్షించడానికి కూడా ఈ నిబంధనలను కొంచెము గట్టిగానే పెడతారని నేను ఆశిస్తున్నాను.

1-30 P.M. (The House then adjourned till Four of the Clock).

The House reassembled at Four of the Clock.

(Mr. Speaker in the Chair)

THE ANDHRA PRADESH (TELANGANA AREA) LAND REVENUE (AMENDMENT) BILL, 1963.

Sri N. Ramachandra Reddy : Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963 be read a first time."

Mr. Speaker : Motion moved.

*శ్రీ యన్. రామచంద్రారెడ్డి : ఆధ్యక్ష, ఈ Amendment Bill లో controversies ఏమీలేవు. ఇది opposition Members అందరితోను చర్చించిన తరువాతనే ఈ amendment అవసరమని తీసుకురావడమైనది. ఇదివరకు ఆపాయి సిక్మీదార్లు ఎవరైతే వైతులు ఉన్నారో వారు 12 ఏళ్ల continuous గా possession లో ఉన్నట్లయితే, వాళ్లకు కొన్ని rights ఇవ్వబడినవి ఆ concessional rights ను exercise చేసుకోవడానికి

మరి ఎవరైనా గాని ఆ సిక్మీదారుకు నీకు భూమి కావాలా, నీవు పట్టా పొందదలచు కొన్నావా లేదా అని అడగడం, ఆయన కావాలంటే ఆయన applications ఇచ్చు కోవడము, దానికైన పట్టా మంజూరు చేయడానికి Deputy Collector అలో చించడము అనేది ఇందులో ఉన్నది కాని ఇటువంటి provision Telangana Tenancy Act లో కూడా ఒకటి ఉన్నది. కాని దీని ప్రకారం, ఆడిగినప్పటికీ రానటువంటి మటనలు ఉన్నాయనేది తెలంగాణాలోని రైతాంగానికి అనుభవమే. స్వయంగా వచ్చి అడిగి ఈ హక్కును నూటికి నూరుమంది ఉపయోగించు కొంటా రని చెప్పలేము. కొంతమంది ముందుకు వస్తే రావచ్చు దానితోపాటు, ఆరకంగా ఆ రైతులు ఆ హక్కును ఉపయోగించుకోకుండా చేసేటటువంటి శక్తులు గ్రామాలలో ఉన్నాయి. ముఖ్యంగా భూస్వాములటువంటి ఆటంకాలు కలిగిస్తారని తమకు తెలుసు. పిలైనంతవరకు ఈ సిక్మీదార్ల హక్కులకుదెబ్బకొట్టడానికి, నష్టపరచడానికి, ముందుకు పోకుండా చూడడానికి ఏదోరకమైన ఇబ్బందులుకలిగించి, స్థానికంగా మనమే వీటిని పరి ష్కారంచేసుకొందాము అనేఅభిప్రాయాలను. ఆశలనురేకెత్తించినేకమందిఆరకంగా చేసేఅవకాటుఉన్నది నేనుఇక్కడ మనవిచేసేదిఏమంటె, Telangana Tenancy Act లో 38 (e) సెక్షను ప్రకారంగా ప్రభుత్వమే రక్షిత కౌలుదార్లందరినికూడా నిర్ణీతమైన తేదీ నుంచి పట్టేదార్లుగా ప్రకటించడము. దానికి reasonable prices ప్రభుత్వమే నిర్ణయించడం, వాళ్ళందరు, ఆ ప్రకారంగా చెల్లించడము వగైరా కొన్ని automatic గా జరిగేటటువంటి కొన్ని provisions అందులో ప్రవేశపెట్టారు. ఆది ఖమ్మం జిల్లా లోను, వరంగల్ జిల్లాలోని ములుగు తాలూకాలోను, అమలులో పెట్టారు దానివల్ల అక్కడ చాలా సత్ఫలితాలు వచ్చినటువంటి మాట కూడా మీకు తెలుసు కాని ఇటువంటి provision పెట్టి, దానిని అమలు జరిపినప్పటికిని, ఖమ్మం జిల్లాలోను, ములుగు తాలూకాలోను, ఇంతవరకు 50 percent మందికి మాత్రమే అది ఇంతవరకు ఉపయోగపడింది. అటువంటి provision కేనటువంటి నిగతా తెలంగాణా జిల్లాలో, ఇది చాలా తక్కువ మందికి ఉపయోగపడిన విషయం మనకు తెలుసు. మొత్తంమీద తెలంగాణాకు సంబంధించినంతవరకు, ఇదివరకు ఉన్నటువంటి Land Revenue Act కంటె, కొంతవరకు ఇది మెరుగు అయినటువంటి సవరణ అయినప్పటికీ, దీనితోనే మొత్తము ఉన్నటువంటి చిక్కు సమస్య అంతా పరిష్కారం అవుతుందని అనుకోడానికి వీలులేదు Telangana Tenancy Act లో 38 (e) లాంటి provision కు ఈ amendment ద్వారా తీసుకువచ్చి, తద్వారా తెలంగాణాలో ఉన్నటువంటి సిక్మీదార్లనుంచి ఎకరా కొలగించడానికి చట్టములో అవకాశము లేని మాట వాస్తవము కాని పట్టేదార్లుగా చేయడానికి legal గా ఉన్న ఇబ్బంది తప్ప మరొక ఇబ్బందిలేదు. అటువంటి

శ్రీమతి ఎ. కమలాదేవి: అధ్యక్ష, తెలంగాణా లేండ్ రెవెన్యూ ఆక్ట్ 67 సెక్షన్ ప్రకారం బంజరు భూములు, ఇనామ్స్, ఇజారా, మక్తాలేండ్స్– వరుసగా 12 సంవత్సరాలుగా చేస్తున్నవారికి పిక్మీ హక్కులు ఇవ్వాలని ఉన్నది. ఆ విధంగా కొందరికి ఇవ్వడం జరిగింది; కొందరికి ఆ పిక్మీపారమ్ము కూడా దొరకలేదు మా తాలూకాలో కొంతమందికి పిక్మీ పారమ్ము ఇవ్వడం, కొంతమందికి రక్షిత కౌలుదార్ల హక్కులు గుర్తించడం జరిగింది. అయితేఈ ఆక్టుద్వారా R. D. O. అధికి పట్టాహక్కులు ఇవ్వాలనేది కాకుండా ఎవరైతే వరుసగా 12 సంవత్సరాలుగా చేస్తూ పిక్మీ హక్కులు కలిగియున్నారో వారందరికి పట్టాదార్లుగా గుర్తించే, పిక్మీపారమ్ము ఇచ్చే పద్ధతి పెట్టాలి. కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వోద్యోగులు, అక్కడ గ్రామాలకు వెళ్ళిన సందర్భంలో కొందరికి పిక్మీహక్కులు గుర్తించి పారమ్ము ఇచ్చారు, కొందరికి రక్షిత కౌలుదారీ హక్కులు గుర్తిస్తూ ఇచ్చారు. కనుక తిరిగి ఈ బిల్లు అసెంబ్లీ ముందుకు వచ్చేవరకు, బంజరులాండ్స్‌గాని, ఈనాం లాండ్స్‌గాని, ఇజారా లేండ్స్‌గాని చేస్తున్న రైతులకు 67 సెక్షన్ ప్రకారం పిక్మీ హక్కులు దొరకనివారికి వారి హక్కులను గుర్తిస్తూ, వారందరినీ automatic గా పట్టాదారులుగా చేసి హక్కులు కలుగజేయాలి. ఆవిధంగా కలుగజేస్తేనే అటువంటి భూములు చేస్తున్న రైతులందరికీ హక్కులు దొరికే అవకాశం ఉంటుంది కాబట్టి మంత్రిగారు ఆలోచించేముందు 67 సెక్షన్ ప్రకారం పిక్మీ హక్కులు గుర్తించ బడ్డాయని, automatic గా పట్టాదారులు అవుతారని చెప్పడం కాకుండ ఆ అవకాశం ఇవ్వాలి వారికి ఇప్పటికైనా వారందరికీ అవకాశం కలిగించాలని కోరుతున్నాను.

श्री रामचन्द्रराव देशपांडे (नारायणखेड): अध्यक्ष महोदय । जिस उद्देश्य से यह संशोधन विधेयक लाया जारहा है मैं उस उद्देश्य का समर्थन करता हूं । किन्तु मैं यह कहूंगा कि कानूनसाज़ी के जिस सिद्धान्त के अनुसार या जिस ढंग से यह विधेयक लाया जाना चाहिये था यह उस तरह से नहीं लाया गया है । इस लिये मैं यहाँ इस विधेयक पर अपने कुछ विचार प्रगट करना आवश्यक समझता हूं ।

इस विधेयक के उद्देश्य और कारणों का जो विवरण है उसमें यह बतलाया गया है कि :

"It is reported that some of the Shikmidars on account of.....ignorance and all that.....

इसका अर्थ यह होना है कि "कुछ" शिकमीदार ऐसे हैं । यदि ऐसे बहुत से शिकमीदार होते और उनकी मदद करने के लिये इस प्रकार का विधेयक लाया जाता तो यह बहुत अच्छी बात होती लेकिन "कुछ"

ఈ బిల్లుకు సంబంధం లేదు. సెనెన్సీ ఆక్టు తీసుకున్నప్పుడు వారిహక్కులు. మంచి చెడ్డలు, దానిలో చూచుకొనవచ్చును, ఇప్పుడు దీనిలోధరలు హెచ్చు చేయాలనే ఉద్దేశం ఉన్నదంటూ గౌ. సభ్యులు చెప్పారు. అది ఏమీలేదు. ఇదివరకుఉన్నదే–8 to 10 times-దానిని అమలు పరచాలనేగాని ధరలు మార్పు చేయాలనే ఉద్దేశంకాదు. సుఓమోటోయాక్షన్ ఎందుకు తీసుకుంటున్నారని దేశపాండేగారన్నారు. మేము జిల్లా వారీగా అంకెలు తెప్పించాము. దీని ప్రకారం rights, exercise చేసిన షిక్మీ దార్లు 1782 మంది ఉన్నారు. ఇంకా 12,846 మందిexerciseచేయవలసియున్నది. హెచ్చుభాగం ఉపయోగం జరగలేదనే ఉద్దేశంతో ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. కాంట్రవర్సీ ఏమీలేదు. కాంట్రవర్సీ పాయింట్సు చెప్పదలచుకుంటే, ఈ బిల్లు రీజియనల్ కమిటీకి వెళ్ళినప్పుడు చెప్పవచ్చును.

Mr. Speaker: The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963 be read a first time."

The motion was adopted.

Sri N. Ramachandra Reddy: Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963 be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Mr.Speaker : Motion moved.

(Pause)

Mr. Speaker; The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963 be referred to the Regional Committee for consideration and report to the Assembly."

The motion was adopted.

Sri N. Ramachandra Reddy : Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1963 be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Mr. Speaker : Motion moved.

(Pause)

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Land (Amendment) Bill, 1963 be referred to the Regrional Committee for consideration and report to the Assembly."

The motion was adopted.

DISCUSSION ON A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

RE : RECENT FLOOD SITUATION IN THE STATE

శ్రీ తెన్నేటి విశ్వనాధం : అధ్యక్ష, ఈ వరదలనేటటువంటివి చాలా కాలంగా మనదేశంలో ప్రజలందరిని బాధిస్తున్నవి. ముఖ్యంగా ఎత్తుఅయిన కొండల ప్రక్కగా ఉన్న ప్రదేశాలలో వీటి ఇబ్బంది మరీ హెచ్చుగా ఉంటున్నది ఒకమారు ఇక్కడ ఇంజనీర్స్ కాన్‌ఫరెన్స్ జరిగినపుడు, ఆ కాన్‌ఫరెన్స్‌లో మంత్రులు మాట్లాడుతూ "ప్లానులో దీనికి డబ్బులేదు ; డబ్బుఉంటే దీనికి అరేంజ్‌మెంట్ చేద్దుము" అన్నారు. "ఈ ఫ్లడ్స్ ప్లానుప్రకారంగా వస్తాయా ; ప్లానులో ఏదైనా ప్రొవిజన్ వేయటానికి ప్లాన్‌కుదీనికి సంబంధం పెడతారేమిటి ? అని మాఅందరికీ అనిపించింది. ఈ ఫ్లడ్స్‌కు కారణం పి. డబ్ల్యు. డి మంత్రిగారి ఒమిషన్స్ అని మనవి చేస్తున్నాను. ఈ నదుల్ని వాటియొక్క హయర్ రీచెస్‌లో ఎక్కడెక్కడైతే ఆదువులోపెట్టాలో, ఆక్కడ ఆదువులో పెట్టకపోవటం వల్ల, ఇదివరకు బ్రిటిష్ ప్రభుత్వమైమ్‌లో యీ వ్యవహారంలో బాగా బద్ధకించటంవల్ల, మనకు స్వరాజ్యం వచ్చిన యీ 15, 16 సంవత్సరాలలోను యీ వరదల విషయమై, ఫ్లడ్‌కంట్రోలు అని ఆక్కడక్కడ ప్లానింగ్ కమీషన్‌లోను, దేశంలోను చెబుతున్నప్పటికీ అందుకు నిజమైన స్టెప్స్ తీసుకోనందు వల్ల మనకు ప్రతి సంవత్సరం యీ నదులకు వరదలు రావటం, దానివల్ల మనకు విపరీతమైన నష్టం ఏర్పడటం జరుగుతున్నది.

పశ్చిమ గోదావరిజిల్లాలో బ్రహ్మాండమైన వరదలకు కారణం అదే. అందువల్ల ఈ నదులకు కొండ ప్రాంతాలలో ఎక్కడైతే అవి ఆరంభం అవుతాయో అక్కడనుండి 1, 2, 2, 3 స్థలాలలో వాటికి తగినటువంటి డైవర్షన్ వైర్స్, తగినటువంటి రిజర్వాయర్స్-చిన్నవి. సీరీస్ ఆఫ్ రిజర్వాయర్స్ కట్టవలసిందేగాని: మరొక మోస్తరుగా ఫ్లడ్స్ అదుపులోనికి రావు మనం అనుభవంలో చూస్తున్నాం.

కోసీనది బ్రహ్మాండమైన నది. అది హిమాలయాలనుండి వస్తున్నది. అది విశ్వామిత్రుని సహోదరి. ఆనది చాలా జోరైనటువంటిది. మనవాళ్ళు ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి ఫ్లడ్‌బాంక్స్ వేస్తున్నామని చెప్పి, ఆ నది లోయర్ రీచెస్‌లో ఫ్లడ్ బాంక్స్ వేయటం ఆరంభించారు. ఈ సంవత్సరం ఇక్కడ ఫ్లడ్‌బాంక్ వేస్తే ఆ మరునాడు మరొకవైపున ప్రవాహము మొదలుపెట్టింది;-నన్నుమీరు అదుపులోకి తీసుకు వస్తారా అని చెప్పి నది లోయర్ రీచెస్‌లో ఫ్లడ్‌బాంక్స్ వేస్తే దానివల్ల ఎప్పుడైనా అవసరం వస్తుందేమోగాని, వరదలను అదుపులో పెట్టటానికి తోడ్పడదు. హయ్యర్ రీచెస్‌లో మా రివర్స్‌ను అదుపులోకి తీసుకురావలసిందని మనవిచేస్తున్నాను. ఆ విషయమై నిర్వ్యయత్నాలు చేయవలెనని కోరుతున్నాను. ఇప్పుడు బాధితులైనవారికి నాకు తెలిసినంతవరకు లోకల్‌గా జిల్లాకలెక్టర్ ఏదో కొంత సహాయం చేశారు. నాయోజకవర్గంలో వరదలు వచ్చినచోట్లఆరు ఆడుగులు, ఏడుఅడుగులవరకు కూడఇసుక మేట వేసింది. ఏదోఆరంగుళాలు, అడుగుఇసుకమేట వేస్తే తీసివెయటానికి మేం కొంత సహాయం చేస్తాముగాని ఆరడుగులు, ఏడడుగులు ఇసుక మేటవేసుక పోతే మేమేమి చేయగలమని అంటున్నారు. వరద బాధితులకు సహాయము చేయవలసిందే. శాండ్‌కేస్ట్ రిమూవ్‌చేయటానికి ప్రభుత్వం తగు సహాయంచేయవలసిందే. అయితే ప్రభుత్వం మొట్టమొదట ఆ వరదలను, వాగులను, అవి ఆరంభమైన చోట అదుపులో తీసుకవచ్చి, తగినటువంటి రిజర్వాయర్స్, డైవర్షన్ వైర్స్ కట్టి, అడుగడుగున వాటిని కంట్రోల్‌లోనికి తీసుకువస్తే క్రిందన పంటపండే భాగాలకు, జనాభాతోనిండిపోయిన గ్రామాలకు ఏమీ నష్టం రాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం): అధ్యక్ష, ఈ వరదలవల్ల శ్రీకాకుళం జిల్లాలో సోంపేట తాలూకాలో రెండు మూడువేల ఎకరాలు పాటిలో ముంపుకు అయినవి. వరదలు వచ్చినప్పుడల్లా యీ ముంపుకు జరుగుతున్నది అక్కడ చీపట్టి అని-ఒక స్కీము ప్రభుత్వము ఎదుట ఉంది ఆ స్కీము ప్రకారం ఆ నీరునము ద్రమంలోకి పోయేవిధంగా డ్రయినేజ్ త్రవ్వితే, యీ ఎఫెక్ట్ ఎప్పటికీ జరగకుండా ఉంటుంది. మూడువేల ఎకరాలలో పంట పోతే దేశానికి ఎంత నష్టమో, అక్కడి రైతాంగానికి ఎంత నష్టమో ఆలోచించండి. అక్కడ ఉన్న రైతాంగం మళ్లీ తేరుకోవటం కష్టము.

తున్నప్పుడు శాశ్వతమైన కార్యక్రమాలు కొనసాగించాలి. ఎప్పటికప్పుడు వరదలు వచ్చినప్పుడు ఆ 4 రోజులు సహాయం చేయడం, రెమిషన్ ఇవ్వడం, మరేదో సహాయం చేస్తున్నారు. పర్మిట్వం చేయలేదని కాదు. ప్రభుత్వం అనేక విధాలుగా సహాయం చేసినా శాశ్వతమైన నివారణ కార్యక్రమం చేస్తేనేగాని రైతు పరిస్థితి బాగు పడదు. సినిమా హాలులు, factory లు, మోటారు బస్సులు యివేవీ లేకుండా కేవలం భూములపైన ఆధారపడి ఉన్న రైతు ఒక సంవత్సరం పంటపోయిందంటే—ఆ రైతు తేరుకోని మరల మామూలు position లోకి రావాలంటే 4 ఏండ్లు పడుతుంది. అటువంటి ఆపద వస్తూ ఉండేటప్పుడు వాటినుంచి కాపాడడానికి ప్రభుత్వం కృషిచేయాలి Engieering department కోట్లకొలది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ప్రభుత్వం అసలు ఏమీ చేయలేదు అని చెప్పడానికి వీలులేదు. కొద్ది కొద్దిగా ఈ పరిస్థితులను విచారణ చేసినట్లయితే ఈ ప్రాంతానికి ఈ దెబ్బ తగలదు. ఆవిధంగా చూసుకొన్నట్లయితే అక్కడ ప్రజానీకం ఏంతో ఆనందిస్తారు. రైతాంగాన్ని రక్షించిన వాళ్ళం అవుతాము. ఇందుచేత ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొని ప్రత్యేకమైన సిబ్బందిని ఏర్పాటు చేసి, ఈ సంవత్సరం, శ్రీకాకుళం జిల్లాలో రెండు విధాలుగా పోయినందుకు బాకీలు మొదలైన వాటి విషయంలో ఒత్తిడి తగ్గించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను శిస్తు వసూలు కావాలి, వెంటనే వసూలు చేయాలి అని అసలే బాధతో ఉన్న రైతాంగం మీదకు తీవ్రంగా పెడుతున్నారు. బాకీలు లేవనికాదు. నేను ఒక్కటే హామీ యిస్తున్నాను. ఏ రైతుకూడ ప్రభుత్వానికి యివ్వవలసిన బాకీ ఇవ్వకుండా లెట్టి వేస్తాడు అనిగాని ఎలో పారిపోతాడు అనిగాని భయపడవలసిన అవసరంలేదు. అనేక విధాలుగా మనం paper లో వింటున్నాము. కోట్లకొలది రూపాయలు Income Tax వసూలు చేయలేక పోతున్నారు Sales Tax వసూలు చేయలేకపోతున్నారు. వారిపైన చర్యలు తీసుకోలేక పోతున్నారు. అని వింటున్నాము అనాదినుంచి తినడానికి తిండికూడ లేక బాధ పడుతున్న రైతాంగం మీద వసూలు అనేటప్పటికి పకువు, యిళ్ళు జప్తులు చేసినట్లయితే రైతాంగం చాల బాధ పడుతుంది. ఈ డబ్బు ప్రభుత్వానికి రాకుండా పోదు కనుక ప్రభుత్వం మా జిల్లానే ప్రత్యేకంగా దృష్టియందుంచుకొని శ్రద్ధవహించవలసిందని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వర్లు (బాపట్ల): అధ్యక్ష కిందటి నెలలో బాపట్ల తాలూకాలో వచ్చిన వరదలవల్ల సుమారు 80 వేల ఎకరాల వరకు నష్టం వచ్చింది, 4 వేల యిళ్ళవరకు నాశనం అయిపోయినాయి, వాటికి కొంతవరకు గవర్నమెంటు వారు సహాయం చేయడం జరిగింది. అందుకు నేను ధన్యవాదాలర్పిస్తున్నాను. బాపట్ల తాలూకాలో, బాపట్ల-నందిపాడు రోడ్డులో జట్కా డ్రైవరు కొంతమంది ప్రయాణీకు

డంగా పొంగి లక్షలకొలది ఎకరాలు పోతున్నవి. గత సంవత్సరం కూడ గవర్న మెంటువారు కొన్ని లక్షల ఎకరాలకు రెమిషన్ యిచ్చారు. ఒక్క బందరు తాలూకా లోనే లక్షల ఎకరాలలో పంటపోయింది. అదేవిధంగా ప్రతి సంవత్సరం గ్రామా లకి 200, 300, 500 చొప్పున వేలకొలది ఎకరాలు నష్టపడుతున్నవి. ఈ విధంగా నష్టంవస్తుంటే రైతు బాగుపడడానికి యింకెక్కడి అవకాశం ఉన్నదో మీరే ఆలో చించండి ఎన్నోకోట్ల రూపాయలు అధికోత్పత్తికొరకు ఖర్చు చేస్తున్నామంటున్నారు. కాని, సరియైన మురుగు సౌకర్యాలులేక ఎన్నిలక్షల ఎకరాలు కొట్టుకుపోతున్నాయో గమనించవలసిందిగా కోరుతున్నాను. ఏటా వరదలవలన పీటితో నష్టం కలుగు తున్నది. ఎకరాకి ఆయిదు బస్తాలనుండి పది బస్తాలవరకు నష్టమవుతున్నది. కోతలసమయం వచ్చేప్పటికి యింతనష్టం ఎప్పుడు వుంటే, రైతు గోలపెడుతు న్నాడు. కృష్ణాజిల్లాలో కొన్ని లక్షల టన్నుల ధాన్యం నష్టపడడం జరిగింది. దీనికి యింకా పరిష్కారమార్గం లేదా, యిలా వరదలవలన, యితర త్రా నష్టపడుతూ పోవ లసిందేనా అని అడుగుతున్నాను. నష్టపడిన తర్వాత విచారించేకంటే మురుగుకాల్వ సౌకర్యం, రిజర్వాయర్సు కట్టడం మొదలైన పనులు చేస్తే రైతులకు కొంతమోక్షం కలుగుతుందని, తద్వారా ఎంతో అధికోత్పత్తిని సాధించవచ్చుననివినవి చేస్తున్నాను, లేకపోతే యిదేవిధంగా కోతలసమయంలో ఎన్నో లక్షల టన్నుల ధాన్యం నష్టపడ డం, రైతులు ఆందోళనచేయడం జరుగుతుంది. దీనివలన రైతు ఏవిధంగా బాగు పడడానికి అవకాశం వుందో ఒక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఏది ఏమైనా, సకాలంలో మురుగుక సరియైన వసతి ఏర్పాటు చేస్తే అధికపంట పండించ వచ్చును. ఆ సౌకర్యం లేకపోవడంవలన 25 బస్తాలు రావలసింది 10 బస్తాలుకూడా రావడంలేదు. లెక్కలు చూస్తే ప్రభుత్వానికి యీ విషయం తప్పకుండా తెలుస్తుంది. మురుగు వసతులు, రిజర్వాయర్సు, బుడమేరు, వుప్పుటేరు వైడెన్ చేయడం, కాల్లేరు ముంపునివారణ యీ మొదలైనవి చేస్తేతప్ప, కృష్ణాజిల్లాలో రైతు, మాగాణి చేసుకుంటున్నా, బాగుపడడానికి అవకాశం లేదని మనవిజేస్తూ. అందుకు తగు ఏర్పాట్లు చేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్ష, మన అజాగ్రత్త వలన ప్రతి సంవత్సరం వరదలు వచ్చి విపరీతమైన నష్టాలు సంభవించడం చాలా దురదృష్టకర మైన విషయం. ఉదాహరణకు ఒక్క గుంటూరు జిల్లానే తీసుకొండి. సత్తెనపల్లి తాలూకాలో వరదల వలన పదివేల ఎకరల నాటు పొగాకు, 15వేల ఎకరాలు వర్జీనియా, పదివేల ఎకరాలు మిర్చికి నష్టం సంభవించినది. పాతుంపేట వద్ద ముగ్గురు మను షులు కొట్టుకు పోవడం జరిగింది. ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికికూడా తీసుకు

సాగర్‌కు సంబంధించి సీరియస్‌గాఆలోచించి, ప్లాన్ వేయక పోయినట్లయితే పది సంవత్సరాల తర్వాత ఎవరికో నష్టం ఇస్తుందనే విషయం మరచి పోవద్దని మనవి జేస్తున్నాను. ఎక్కడయితే యిర్రిగేషన్ స్కీము ఏర్పాటు చేస్తామో, ఆక్కడ స్కీము కూడా ఏర్పాటు చేయడం మరచి పోకూడదు. గుంటూరు జిల్లా డ్రైయినేజ్‌లో పీటికోరకు 50, 60 లక్షలకంటె ఎక్కువ ఖర్చుకాదు. ప్రతి సంవత్సరం రైతాంగం కోట్ల కొలది నష్టపడడం, ప్రభుత్వం లక్షలకొంది ఖర్చు రెమిషన్‌గా యివ్వడం మంచిదో, లేక యీ పనులు చేయడం మంచిదో ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను. సమయంలో నీళ్లులేక బాధపడడం, సదుపాయలు సరిగా లేక నీళ్లు వెళ్లని పోవడం వలన యిన్నాడు రైతాంగం బాధపడుతున్నాడు. వరదల వలన వర్షాల వలన చెరువులు తెగిపోతున్నాయి. ఇంజనీర్సు చెప్పవచ్చు—మేము ఊహించని పరిస్థితి వచ్చిందని కాజువాల్టీస్ ఎప్పుడు చస్తాయో చెప్పలేనివారు, యింక వారేమి యింజినీర్సు ఇంక దేశానికి వారేమి రక్షణ కల్పించగలరు; తరువాత పీరికి అప్పులు యిస్తారా, లేక తాత్కాలికంగా బకాయి వసూలు నిలిపి వేస్తారా, నిజానికి నిలుపుదలచేయమని నేను అడిగిపుండేవాడినికాదు. ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరమైనా వారే చెల్లించ వలసిపుంటుంది. కాని, యీనాడు అడగక తప్పడంలేదు. ఎందుకో వారికి ప్రభుత్వం కొంత అప్పుయిచ్చే ప్రయత్నంకూడా చేయాలి. ఎందుకో మనుష్యులకు పంట డబ్బు వచ్చినట్లేపుంటుంది కరెన్సీలో గిరిగిరా తిరుగుతుపుంటుంది. చేతికిమాత్రం రాదు. కాబట్టి, ఆ ప్రాంతంలో యీ సంవత్సరం రెమిషన్ యివ్వడానికి ప్రయత్నించ వలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. అప్పల నాయుడు (రేవిడి) : ఆధ్యక్ష, విశాఖపట్టణం జిల్లాలో మొన్న వచ్చిన వరదలు ప్రవహించి దెబ్బతిన్న విషయం ప్రభుత్వానికి తెలుసు. ఆక్కడవున్న రైతులు చాలీ చాలని తిండితో కాలక్షేపం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వర్షంలేవి, పర్షాధికం సంభవించడంవల్ల రైతాంగం మామూలుగా కాలక్షేపం చేయడానికి అవకాశం లేకపోతోంది. ఈ సంవత్సరం విశాఖపట్టణం జిల్లాలో $\frac{1}{4}$ వవంతు ప్రాంతంలో మాత్రమే ఆక్కడక్కడ ఒక మాదిరి పంటలు పండడం నిజం. తక్కిన $\frac{3}{4}$ వవంతు భాగంలోకూడా సకాలంలో వర్షం లేక పోవడం చేతను మొన్న వరదలవల్లి వచ్చిన ముంపుచేతను పంట పోయింది. తాండవ రివర్ క్రింద సుమారు 6 వేల ఎకరాలలోవి పంటకు నష్టం సంభవించింది. వరహా నదికి ఎలమంచిలి, సర్వీసపట్టణం తాలూకాలకు సంభవించి కొన్ని వేల ఎకరాలలో మేట వేసింది. ముంపువల్ల బాగా దెబ్బతింది. వరహాకు రెండు ప్రక్కలవున్న గట్లుతెగిపోయి విపరీతమైన నష్టానికి గురిచేసింది. శారదా నదివల్ల కూడా అనకాపల్లి తాలూకాలో పంటలు దెబ్బతిన్నాయి. తీరకమైన యిబ్బందులను తొలగించి రైతులకు తక్షణ సహాయం చేయవలెనని కోరు

లిన డెర్రియినులన్నీకూడ 50—60 లక్షలు ఖర్చుచేసి బాగుచేస్తే ప్రతి సంవత్సరం రెండుకోట్ల రూపాయల విలువగల ధాన్యం నష్టంకాకుండా రక్షించుకోడానికి అవకాశ మున్నదని రెవిన్యూ మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం అదనపు లాండు రెవిన్యూ ద్వారా 5 కోట్ల రూపాయలు సంపాదించుకున్నాము. వానిలో ఒక కోటి రూపా యలు ఖర్చుచేస్తే ప్రతి సంవత్సరం రెండుకోట్ల రూపాయలవిలువ గల ధాన్యమును రక్షించుకోడానికి అవకాశమున్నదని మరోసారి మనవి చేస్తున్నాను. పెండరీ మెజర్సులో తీసుకోవలసిన జాగర్తత్త యింతవరకు ప్రభుత్వం తీసుకోలేదు. గొడ్ల మేతకూడ పోయింది. అప్పులకోసం దరఖాస్తులు పెట్టుకున్నాము. ఇంతవరకు కాంక్షను చేయలేదు. ఇళ్ళు పడిపోయినవారికి రిలీఫ్ యిచ్చినట్లు కనబడుటలేదు. వెంటనే రిలీఫ్ యివ్వాలని, గడ్డికోసం రుణాలకొరకు అప్లయి చేసినవాటికి వెంటనే మంజూరుచేసి పశు సంపదకూడ రక్షించాలని చెబుతున్నాను. ఇంతకుముందు ప్రతి ఎకరంలోనుకూడ 200 రూపాయల ఖర్చుతో ఎరువులు వేశారు. అదంతా నాశనం అయిపోయింది. సెకండ్ క్రాప్‌కు అనుమతి యిచ్చారు. ఇప్పుడు ఆ పొలాలకు ఎరు వులు వేసే పరిస్థితిలో రైతులులేరు. సెకండ్‌క్రాప్‌వేసిన ప్రతివాటికి-150 రూపాయలు లోను మంజూరుచేయవలసిన అవసరమున్నది. దానిని కాంక్షను చేసే ఏర్పాటు చేయ వలసిందని రెవెన్యూ మంత్రిగారికి మనవిచేస్తున్నాము. ఏమిచేసినా ఫ్లడ్స్ క్రానిక్ డిసీజ్‌గా అంధ్ర రాష్ట్రంలో గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా లలో వచ్చి వంటలను నాశనంచేసి దేశానికి నష్టం కలుగజేస్తున్నాయి. కాబట్టి పర్మ నెంటు రిలీఫ్ కలుగజేయాలి. లేకపోతే ప్రతిసంవత్సరం నష్టం వాటిల్లుతుంది కాబట్టి వెంటనే చర్య తీసుకోవలసిందిగా మనవిచేస్తూ, విరమిస్తున్నాను.

Sri Ramachandra Rao Deshpande : Mr. Speaker, Sir, I would like to bring to the notice of the Government the grave concern of the ryots of Narayankhed of Medak district. Due to the disinterest and lack of sympathy on the part of the Government towards the grave problems of the ryots as a result of the heavy rains and the floods of Manjeera river, about two-thirds of the lands in Narayankhed taluk were inundated. Narayankhed is a taluk where dry crops are raised. The fertile lands are situated on the banks of the Manjeera river. In other parts of the taluk kharif jawar and cotton and other crops are grown. In August there were heavy rains and there were floods in the river Manjeera and as a consequence all the crops were damaged. Not only that. Subsequent rains in October

శ్రీ జి. కామయ్య (తాళ్ళరేవు) : అధ్యక్ష, మొన్నవచ్చిన వరదలలో కలిగిననష్టం గురించి గౌరవసభ్యులు చాలామంది చెప్పారు. అందులో ఏలేరునది పొంగింది, అది సామర్లకోటనుంచి కాకినాడవరకు 8 మైళ్ళదూరం రోడ్డుకు ఇరు ప్రక్కలా ప్రవహించి వందల ఎకరాల పంటకు నష్టం కలిగించింది. వరదరాక ముందు పంట బాగా పండింది అనుకున్నాము. కొయ్యబోయేటప్పటికి కష్టాలు కష్ట మియ్యం గింజలేదు కుళ్ళిపోయిన గడ్డి అవడంవల్ల దూడలకు గడ్డికూడా ఉండదని చాలామంది భయపడుతున్నారు. రోడ్డుకు ఇరుప్రక్కలా సర్పవరం దగ్గరనుంచి వుండే ఈండ్రపాలెం, కచేరీపేట, ఎల్విన్‌పేట, జగన్నాధపురం మొదలైన పేటలు మునిగిపోయాయి. పనిబిడ్డలతో సహా చెట్లక్రింద చాలా ఇబ్బందులు పడ్డారు. ఇంకా ఇబ్బందులు పడుతున్నారు, ఇట్లాంటి నష్టాలు, కష్టాలు రాకుండా ప్రభుత్వంవారు చూడాలని నేను మనవి చేస్తున్నాను. మురుగువల్లనే కాకుండా ప్రతి సంవత్సరము నదులలో వరదలవల్ల నష్టము వస్తున్నదని ప్రభుత్వానికి అందరికి తెలుసు. గోదావరినదికి పీనామువద్ద నీలపల్లి, తాళ్ళరేవు అని రెండు గ్రామాలున్నాయి. ఆరెండు గ్రామాలు ఏటిగట్టు లేనందువల్ల మునిగిపోతున్నాయి. ఇండ్లు కూలిపోతూంటే వారికి సబ్సిడీ ఇవ్వడం, బియ్యంపంచడం ప్రతిసారి జరుగుతున్నది. ఇలాంటి కష్టాలు కలుగకుండా నీలపల్లిదగ్గర, తాళ్ళరేవు దగ్గర ఏటిగట్టు వేయించాలని నా ప్రార్థన.

శ్రీ పి. కోదేశ్వరరావు (పెదకాకాని) : అధ్యక్ష, గత మాసములో 21 నుంచి 24 వరకు కురిసిన బ్రహ్మాండమైన వర్షాలు చాలా ఉత్పాతాన్ని కలిగించాయి. విషాదకరమైన పరిస్థితులు నెలకొల్పబడినాయి. అర్ధరాత్రివేళ గాఢనిద్రలో వుండగా ఒక్కసారి పొంగిన వరదలవల్ల చేలేకాకుండా గ్రామాలలో, బజారులోను ఎన్నడు నీరు ప్రవహించని మెట్టప్రాంతాలలోకూడా విపరీతమైన వరదలు వచ్చాయి. చెరువులు తెగిపోయాయి, వాగులు పొంగాయి. అర్ధరాత్రి కావడంవల్ల జనం అంతా 'గీ బా' అంటూ బజారులోనికి రావడానికి భయపడిన పరిస్థితి. దాదాపు వంద సంవత్సరాలలో ఎన్నడూ ఎరుగనిది, వరదలు అనేక సందర్భాలలో వచ్చాయి. కాని వరదలు వుంటేతప్ప ఒకచోటనుంచి మరొకచోటకు వెళ్ళడానికి వీలులేని పరిస్థితి గుంటూరు జిల్లాలోని పెదకాకాని నియోజకవర్గంలో సంభవించిందంటే చరిత్రలోనే అపూర్వమైన సంఘటన. వర్షాలు ఆపడం చేతకాక పోవచ్చును దైవికం కనుక. మురుగు వస్తూంటే ఆపడానికి మానవ ప్రయత్నానికి భిన్నమైనదా అంటే కాదని స్పష్టమే. మురుగు నివారణ పథకాలు ఎన్నోవున్నాయి. వరదవచ్చే ప్రాంతంలో ప్రధానమైనవి-నల్లవాగు, జెల్లవాగు, నల్లమడ, నక్కవాగు, వల్లపాటివాగు, వంగిపురం వాగు. ఈ వాగులు కొండవీటి కొండప్రక్కనే ఉండడంవల్ల ఏమాత్రం చిన్నవర్షము కురిసినా పెద్దవాగులు వస్తాయి. 80 దుక్కుల వర్షానికి విపరీతంగా పొంగడంవల్ల ఈ

ఏనాడో ఎస్టిమేట్లు వేసారు. ఇంతవరకు శాంక్షన్ కాలేదు. అనంతరామన్‌గారి దృష్టికి తెస్తే ఇది ప్రమాదకరంగానే ఉంది. ఏభైటా లక్షల నష్టం వస్తూంటే 6 లక్షలతో పూర్తి అయేదానిని శాంక్షన్ చేస్తామని అనంతరామన్‌గారు చెప్పారు. కలెక్టరుగారు తహసిల్దారుగారు వచ్చిచూచారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు ఇట్లా పూర్తికాదు, శాశ్వతమైన వరద నివారణ పథకాలు పూర్తిచేయాలంటే మురుగు నివారణకై ఒక స్పెషల్ సబ్‌డివిజన్ ఏర్పాటుచేయకపోతే ఇప్పుడున్న ఈ సిబ్బందితో కార్యకలాపాలు నడువవు కనుక వరద నివారణకోసం ఒక సబ్‌డివిజన్ ఏర్పాటు చేయాలని అభిప్రాయం వెలిబుచ్చారు. అక్కడి రైతాంగం ఉద్దేశంకూడా అదే. మురుగు నివారణకై 6 లక్షలు ఖర్చుచేస్తే జెల్లవాగు వరద నివారణ శాశ్వతపథకం పూర్తి అవుతుంది. పల్లెపాలెము, వంగిపురము తూములు పూడికతీస్తే సరిపోతుంది, మేము ఏవేవో కావాలని కోరడంలేదు. కోట్లఖర్చు అవుతాయనే బాధకూడా లేదు. ఆరులక్షలు మాత్రమే జెల్లవాగుక్రింద ఖర్చుఅవుతున్నది. అయిదారువేలు ఖర్చుచేస్తే మొత్తము తూములలో పూడిక తీయవచ్చును. జెల్లవాగు స్కీమును పూర్తిచేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. పల్లెపాడువాగులోను, వంగిపురం వాగులోను తూములు పూడిక పడిపోయినవి. ఆ పూడిక తీయించి వరదనీరు వెళ్ళే ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అనంతరామన్‌గారి సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఈ కార్యకలాపాలకు పూనుకొంటారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

(శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి (బద్వేల్) : అధ్యక్షా, వరదలగురించి నేను మాట్లాడుతాను అంటే మీకు నీళ్ళేలేవు. వరదలు ఎక్కడినుంచి వస్తాయి మీరు ఏమి మాట్లాడేది అని చీఫ్‌విప్‌గారు అన్నారు. నీరులేక పోవడము నిజమేకాని వరద లుండడము మాత్రము నిజమే. మా తాలూకాలో 58 మైళ్ళపొడవున పెన్నానది పారుతోంది. 45 మైళ్ళు నగిలేరు పారుతోంది. 15 మైళ్ళు చెయ్యేరు పారుతోంది. ఈ 3 నదులలోకి కొండలపైన కురిసిన వర్షపునీరు వస్తుంది. మా తాలూకాలో గ్రామాలు, గ్రామాలలోని భూములు కలిసి ఈ నదులలోని ఎనిమిదవ భాగము వుంటుంది మా నియోజకవర్గము కొండలతోను, నదులతోను విండివుంటే మధ్య మధ్య గ్రామాలు వున్నవి. ఆ గ్రామాలకు నిజానికి నీటివసతిలేదు. నాకు ప్రభుత్వముతో సంబంధము వున్నప్పటినుంచి చూస్తే 6 వరదలు, 3 కరువులు వచ్చినవి. ఈ వరదలవల్ల, కరువులవల్ల మా రైతులు అప్పులు తీసుకొంటున్నారు. ప్రభుత్వము సహాయము చేసినందుకు సంతోషము. ఈ అప్పులను నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుటచేత అప్పుడు నిలుపుదల చేశారు. ఆఅప్పులన్నీ పేరుకొనివున్నవి. తలవని తలంపుగా అధికపన్నులు వచ్చినాయి. ఒకవైపున కరువు కట్టిన పన్నులు అధికశిస్తులు,

విపత్తులు వస్తాయో అని ఒక విధముగా అంచనా వేసుకొని కార్యక్రమము పూర్తిచేస్తే బాగుంటుంది. బుడమేరు విషయములో diversion scheme అనిచెప్పి కొంత పని చేశారు. దానివల్ల7000 క్యూసెక్కులనీరు మాత్రమే పోతోంది. ఈ మధ్య 10 అంగుళాల వర్షము పడ్డం వల్ల 20,000 క్యూసెక్కులనీరు వచ్చినది. దానితో ఆ ప్రాంతాలన్నీ జలమయిపోయినాయి. ఈ వరదల నిరోధానికి మన ప్రభుత్వము 10 కోట్ల విలువగల 12 స్కీములను సెంట్రల్ గవర్నమెంటుకు పంపినట్లు తెలుస్తున్నది. 10, 12 కోట్లుఖర్చు పెట్టడానికి మన ప్రభుత్వము వెనుక, ముందు ఆలోచిస్తూంటే ఈ 6, 10 సంవత్సరాల లోపల రైతులు అంత నష్టము పడవలసి వస్తుంది. అందు వల్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకొని మంజూరు చేయాలి. నిర్ణయాలు చేయడము తేలికే. కానీ ఆనిర్ణయాలు వెంటనే అమలులో పెట్టకపోతే ప్రమాదమువస్తుంది. దేశఆర్థిక పరిస్థితి వెనుకపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో 36 లక్షల టన్నుల ధాన్యాన్ని పండిస్తూవుంటే అంతకన్నముందుకుపోయే పరిస్థితి వుండదు. అందువల్లఈ 12 స్కీములను వెంటనే అమలులో పెట్టాలని కోరుతున్నాను. ఇంతకుముందు రెవెన్యూమంత్రిగారు 2 బిల్లులను ప్రతిపాదిస్తూ, ఢిల్లీ పోయి సెంట్రల్ గవర్నమెంటునుంచి మంజూరు తీసుకొని వచ్చానని అన్నారు. అలాగే వర్షాకాలము రాకపూర్వము మరల ఇంకొక పర్యాయము ఢిల్లీ వెళ్ళి మంజూరు తీసుకొని ఈ స్కీమ్సును ప్రారంభిస్తారని ఆశిస్తున్నాను. ఇరిగేషన్ మంత్రిగారుకూడ దయ చేసి శ్రద్ధతీసుకొంటే బాగుంటుంది. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజక్టులవల్ల కృష్ణ కొంత కంట్రోలులోకి వచ్చే సూచనలున్నవి. గోదావరిపైన పోచంపాడు ప్రాజక్టు కడుతున్నా మనుకోండి. కాని గోదావరికి ఎక్కువగా నీరు మధ్యప్రదేశ్‌నుంచి వస్తుంది కనుక ఇరిగేషన్ మినిష్టరుగారు కూడ ఢిల్లీ వెళ్ళి ఈ స్కీములను మంజూరు తీసుకొని రావడానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వీరరాఘవరావు : అధ్యక్ష, ఈ సంవత్సరం అక్టోబరు నెలలో కురిసిన అధిక వర్షాల వల్ల దేశంలోని చాలా ప్రాంతాలలో వరదలు వచ్చి పంటలు విపరీతంగా నష్టపడిన సంగతి అందరకు తెలిసిందే, ఎక్కడ జీవనదులు వున్నాయో అక్కడే వరదలు విపరీతంగా వచ్చాయి ప్రభుత్వం కొన్ని వరద నిరోధక పథకాలను తయారుచేయించింది. వీటిని అమలు జరిపి శాశ్వతంగా వరదలు రాకుండా చేయాలి. అలాచేస్తేనే దేశానికి, ప్రజలకు మేలుకల్గుతుంది. ప్రతి సంవత్సరం వరదలు రావటం వరదల వల్ల నష్టపడిన వారికి రెమిషన్ ఇవ్వటం, ఇండ్లుకూలిపోయిన వారికి ఆర్థిక సహాయం చేయటం ఈ విధంగా ప్రభుత్వానికి చాలా డబ్బు ఖర్చుఅవుతూనేవుంది. ఈ సంవత్సరం వచ్చిన వరదల వల్ల తూర్పు గోదావరి జిల్లాలో విపరీతమైన నష్టం కల్గింది. ఏలేరు నది పొంగటం వల్ల చాలా గ్రామాలకు నష్టం కల్గింది. మా జిల్లాలో

పైండవ్ చేశారు. పెడల్పు చేయవలసిన వాగును త్రవ్వకుండా, కొన్నభూమిని ఊరికే అట్టిపెట్టి, వెడల్పు చేయవలసిన అనేక అండర్‌టనెల్స్‌ను ఆపుచేసి. సముద్రానికి నేరుగా తీయవలసిన స్ట్రయిట్‌కట్ స్కీమ్స్ ఆపుచేసి 20,30 లక్షలు మిగిల్చి ఆ డబ్బు వారికి ఆ ఇంజనీరు ఎందుకు కట్ట బెట్టాడో తెలియదు. దానివల్ల విపరీతంగా ప్రతి సంవత్సరము వరదలు వస్తూ ఎంతో నష్టం కలుగుతోంది. ప్రతి సంవత్సరము ప్రభుత్వం 2, 3 లక్షలు రెమిషన్ ఇస్తున్నది. అక్కడ జరిగే ప్రీచెస్ కొరకు ఇరిగేషన్ డిపార్టుమెంట్ 2 లక్షలు ఖర్చు పెడుతున్నది. రొంపేరు స్కీము గురించి 10 పేజీల రిపోర్టును నేను ప్రభుత్వానికి ఇచ్చివున్నాను. ఒకసారి చీఫ్ ఇంజనీర్ గారు వచ్చినప్పుడు వారికి అన్ని విషయాలను వివరంగా చెప్పాను. ఈ వరదల వల్ల బాపట్ల తాలూకాలో ఒకలక్ష ఎకరాలకు నష్టం కల్గింది. 70 వేల టన్నుల ఆహార ధాన్యాలు నష్టపడ్డాయి. వీటి ఖరీదు కనీసం 2 కోట్ల 50 లక్షలకు తక్కువ వుండదు. 15 లక్షలు గాక ఆ ప్రాంతాలలో పడిన గండ్లు పూడ్చటానికి, ఈనాడు ప్రభుత్వం 15 లక్షల రెమిషన్ ఇవ్వవలసివస్తున్నది. ఆ మురుగు కాలువలను తిరిగి త్రవ్వించటానికి 5,6 లక్షలు ఖర్చు చేయవలసివస్తున్నది. ఆ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆవిధంగా ఖర్చు పెట్టడం కంటే వరదనిరోధక పథకాలకు వినియోగిస్తే మంచిది. అందువల్ల ఈ స్కీములన్నిటిని అమలు చేయటానికి ఒక డ్రైయిన్ డివిజన్‌ను ఏర్పాటు చేస్తే మంచిది. ఈ వరదలవల్ల విపరీతంగా నష్టపడే గ్రామాలు 50 వరకు మా ప్రాంతంలో వున్నాయి ఆ గ్రామాల నుండి ఘుమారు 50 లక్షల శిస్తు ప్రతి సంవత్సరము ప్రభుత్వానికి వస్తున్నది. ఆ 50 లక్షలలో నాల్గో వంతు చొప్పున ప్రతి సంవత్సరము తీస్తే 10 సంవత్సరాలలో అన్ని పథకాలను అమలు చేయవచ్చును. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. రెమిషన్ ఇచ్చే అవసరం వుండదు. ఒకసారి ఖర్చు పెడితే ఈ విధంగా ప్రతి సంవత్సరం గుంటూరు జిల్లాకు ఖర్చు పెట్టే అవసరం వుండదు. అందువల్ల మంత్రి గారు ఈ విషయాలనన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి ఒక డ్రైయినేజ్ డివిజన్ ఏర్పాటు చేసే ఏర్పాట్లు చేయాలి. Right canal కు వచ్చే వాగులు అనేకం వున్నాయి. అనేక చెరువులు వున్నాయి. వీటిన్నిటికి స్కీములు తయారు చేసే డ్రైయినేజ్ డివిజన్ యొక్కఅవసరాన్ని గుర్తిస్తూ దానికి కావలసిన funds ను provide చేసి ఆ స్కీములను ఈ సంవత్సరమే తీసికోవాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ పి. శేషావతారం (నర్సాపూర్): అధ్యక్ష, గత అక్టోబరు నెలలో ఆంధ్రదేశంలో వచ్చిన అతివృష్టి ఫలితంగా అనేక ఏరులు పొంగినందున అనేక ప్రాంతాలు వరదమయమైన సంగతి మీరంతా చూచారు. ఆపత్సమయంలో ఆంధ్ర ప్రభుత్వమంత్రులు అన్ని జిల్లాలలో సంచారంచేసి ప్రజలను ఓదార్చి, అక్కడి పరి

సంవత్సరం జూన్, జులై మాసాలవరకూ వర్షాలు పడనందున ఆగష్టు సెప్టెంబరు మాసాలలో మాత్రమే ఊడ్పులు జరిగాయి. ఈ సంవత్సరంఅయినా 8, 10 అణాల వంతు పంటపండుతుందని రైతులు ఆశించగా పోయిన మాసములో 20, 24 తారీఖుల మధ్య విపరీతమైన వర్షాలు పడడంవల్ల నుంకు రాలిపోయి తప్ప కంకులు వేయడం వల్ల పంట విపరీతంగా దెబ్బతినడం జరిగింది. అందువల్ల నేను మంత్రిగార్కి ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. ఆ తాలూకాలో కొంతభాగం మెట్టగావుంది. వరిపండే ప్రాంతం సముద్రానికి దగ్గరగా వున్నది. 1946 లోనూ 52 లోనూ 61 లోనూ ఈ విధంగానే అధిక వర్షాలు వచ్చి వరదలు రావడం జరిగింది. ఇంజనీరింగు శాఖ వారు ఆ ప్రాంతాలను పరిశీలించి వరదలను నివారించుటకూ, ఆ తాలూకాలోని మెట్ట ప్రాంతాలను సాగులోనికి తీసుకొని వచ్చుటకు కొన్ని సూచనలు చేశారు. తాండవ నదికి రేఖావారి పాలెందగ్గర ఒక మధ్యరకం ప్రాజెక్టు కట్టినచో గోదావరిజిల్లాలాగే విశాఖజిల్లాలోని యలమంచిలి తాలూకాలో వరదలను నివారించుటకు తోడ్పడుతుందని వారు శిఫార్సు చేయడమూ, ఆ మేరకూ మొదటి ప్రణాళికలో దానిని చేర్చి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కాని దురదృష్టవశాత్తూ ఆ తాలూకాలోని కొన్ని రాజకీయ కారణాలవలన దాన్ని డ్రాప్ చెయ్యడం జరిగింది. అలాగే లోయరు వరహాకు ఏటికొప్పాక సంచదార ఫ్యాక్టరీదగ్గర ఒక మధ్యరకం ప్రాజెక్టు కట్టినట్లయితే యలమంచిలి తాలూకాలో వరదల ప్రమాద పోవడమేగాక నక్కపల్లి ఫిర్కాలో వందల యకరాలు సాగులోనికి వస్తాయి. దానివల్ల కొన్నివేల టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండించడానికి వీలు అవుతుంది. గత 15, 20 సంగాలలో ప్రభుత్వం రెవెన్యూరూపంలో చెల్లించినదబ్బు లెక్కకట్టినట్లయితే దాదాపు ఒక ప్రాజెక్టుకు సరిపోతుంది. అందువల్ల, ఒకకోటి, కోటిన్నర రూపాయలతో ఈరెండు మధ్యరకం ప్రాజెక్టులను నిర్మించవచ్చును. ఇవి యిరిగేషను ప్రాజెక్టులేగాక వరద నిరోధక పథకాలుకూడా. దీనికి పూనుకోకుండా వున్నందున తాండవనది వరదలవల్ల సత్యవరం గ్రామంలోని సారవంతమైన భూములలోవున్న తమలపాకు తోటలలో మేటలు వేయడమో లేక ఆ ప్రవాహం తాకిడికి తోటలు కొట్టుకొని పోవడమో జరుగుతున్నది అందువల్ల కొన్ని వందలమంది వలసవెళ్ళి గుంటూరు జిల్లాలోని మాచవరం, అప్పికట్ల ప్రాంతాలలో ఆకుతోటలలో కూలీలుగా పనిచేస్తూ బ్రతుకుతున్నారు. అందువల్ల మీకు మనవి చేయునది ఏమనగా ఈ అదనపు భూమిశిస్తువల్ల మా తాలూకాలోని టాంకుఫెడ్ భూములపై 3, 4 రెట్లు శిస్తులు పెరగడం జరిగింది గత 4, 5 సంవత్సరాలలో వరుసగా పంటలు దెబ్బతినడంవల్ల రైతాంగం కీణించి పోయినందున 10 ఎకరాల మెట్ట 5 ఎకరాల పల్లపుభూమివున్న రైతుల అప్పులమీద ప్రభుత్వం మారిటోరియా ప్రకటించి ఆదుకోవాలి. అలాగే వ్యవసాయాన్ని ప్రోత్సహించుటకు నేను

ఇప్పుడు యీ కొల్లేరు, ఉప్పుచేరు గురించి చెప్పుతున్నారు. అటువంటి నష్టం కలిగించే ఏర్లకు ఆనకట్టలు కట్టించి ఒక శాశ్వతమయిన ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ వరదలు వల్ల పెద్దరైతులకుకూడా నష్టంరావచ్చును. కాని వారికి భవనాలు పగయిరా వుండబట్టి ఏమంత నష్టం ఉండక పోవచ్చును. ముఖ్యంగా బీదవారు చాలా బాధపడుతుండడం నేను చూశాను. వారి కొట్టాలు మొత్తం లగునవి యీ వరదలు వల్ల కొట్టుకొని పోయాయి. వారంతా ఏగట్టుమీదనో, సత్రాలలోనో వుండి కాలంగడిపే పరిస్థితులు తటస్థించుతున్నాయి. వారికి తొందరగా relief అందిచ్చే చర్యలు తీసుకొని వీరికి ధైర్యం కల్పించి 'వర్షాలు వచ్చినా ఉండడానికి శాశ్వతంగా యిండ్లు ఉన్నాయి' అనే ధైర్యం కల్పించే సదుపాయాలు చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్ష, ఈ వరదలు అనేది మామూలుగా ప్రకృతిసిద్ధంగా వచ్చేవని మనం చెప్పుకుంటుంటాం. ఏదో సంవత్సరంలో వర్షాలు ఎక్కువగా కురుస్తూ వుంటాయనీ, వర్షాలు లేకపోతే కరువు వస్తుందనీ చెప్పడం జరుగుతూ వుంటుంది. ఎక్కువగా వర్షాలు వచ్చినప్పుడు కొన్నినదులు బాగా పొంగడం వల్ల కొన్ని ఆనకట్టలు తెగిపోవడం, కొన్ని కట్టలు, రోడ్లు తెగిపోవడం, జరుగుతూ వుంటుంది. వర్షాలు ఎక్కువగా పడడంచేత యీ విధమైన నష్టం సంభవిస్తున్నదేమో చెప్పుకోవడంకూడా మనకు అచారం అయిపోయింది. కాని అటువంటిది ఏమీకాదు. మొన్నటి వర్షాలవల్ల ముఖ్యంగా కృష్ణాజిల్లాకు సంబంధించినంతవరకు చాలా నష్టం సంభవించింది గత రెండు మూడు సంవత్సరాలనుండి యీ విధంగా పెద్ద నష్టం జరుగుతూనేవున్నది. పోనీ కృష్ణానది వరదలు అనుకుంటే అనుకోవచ్చు. గాని ముడు మేరు వరదలవల్ల విజయవాడ తాలూకా, గన్నవరం తాలూకా, గుడివాడ, కైకలూరు తాలూకాలు_యీ 4 తాలూకాలు నష్టపడ్డాయి. అదేవిధంగా గుండేరు వరదవల్ల, దివి తాలూకా నష్టపడింది. పెదలంక drain, యితర మురుగుకాల్వలు వరదవచ్చి పొంగడంవల్ల బందరు తాలూకాకు చాలా పెద్దనష్టం సంభవించింది. ఇవన్నీ చూస్తుంటే మానవుడి చేతిలో ప్రభుత్వం చేతిలో వాటిని ఆపగలశక్తి, అవకాశాలు ఉన్నాయన్నసంగతి మనకందరకు తెలిసిన తరువాతకూడా వాటిని ఆపకపోవడం ప్రభుత్వం తాబేలునడక నడవడం జరుగుతున్నదనే చెప్పాలి. ఈ వరదల మూలంగా ప్రతిసంవత్సరం కొన్నిలక్షల ఎకరాలు నష్టపడడం కొన్నిలక్షల టన్నులధాన్యం నష్టంకావడం మనకు తెలిసిందే. ఒక్క కృష్ణాజిల్లా పంగతేచూస్తే (గుంటూరు, యితర జిల్లాలసంగతి మన మిత్రులు చెప్పారు) యీ 4, 5 తాలూకాలలో ముమారుగా ఒకలక్ష ఎకరాలు నష్టపడినట్లుగా అంచనావేశారు. అయితే కొంతమంచి చెప్పా రేమంటే పంటమునిగి పోయిందేగాని పంట నష్టంకాలేదని. నేను ఒక్కసంగతి చెప్ప

పరచవలసిన అక్కర ఉంటుంది. అదేవిధంగా ఉప్పుటేరును widen చేయవలసిన అవసరంవుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో మురుగు కాల్వల నీరువచ్చి బుడమేరులో పడడంవల్ల యీ ఉప్పుటేరును వెడల్పు చేయవలసిన అవసరం చాలావున్నది. మట్టి త్రవ్వకానికి కావలసిన dredgers కావాలని అంటున్నారు. అందువల్లనే యీ widening scheme అమలుజరపడంలో ఆలస్యం జరుగుతోందని తెలుస్తున్నది. అదేవిధంగా గుండేరు విషయంలోకూడా చాలా తక్కువఖర్చుతో కనీసం 20 వేలు 30 వేలు రూపాయలు ఖర్చుపెట్టితే dredgers సహాయంతో దీనిని widen చేయవచ్చును. సముద్రంలోకి యీ కాల్వనీరంతా చేర్చలేక పోవడంవల్ల అక్కడ వున్న భూములు మునిగిపోవడము జరుగుతుంది. అందువల్ల యీ వరద నివారణ స్కీమును ఆలస్యంచేయకుండా అమలు జరపాలంటె దానికి అవసరమయిన Dredgers ను Vizag నుండో లేక Kakinada నుండో తెప్పించిఅయినా యీ కాల్వల widen చేసే పధకం అమలు జరపాలని కోరుతున్నాను. ఆఖరు విషయమేమంటె యీ బుడమేరువల్ల గ్రామాలకు వరదలు వచ్చినప్పుడు ఆ గ్రామాలకు యితర గ్రామాలతో సంబంధంలేకుండా పోతోంది. ఈ బుడమేరు ప్రక్కనఉన్న గ్రామాలకు ఉపయోగించేటట్లుగా రెండుపాళ్ళు వేయవలసిన అవసరం వుందని మంత్రిగారితో మనవిచేస్తున్నాను. విజయవాడనుండి విస్సన్నపేటకు ఒకరోడ్డు వేస్తే అనేక గ్రామాలకు కలపవచ్చును. దానిద్వారా బుడమేరువల్ల వేరుఅయ్యే గ్రామాలకు రక్షణ కలుగ జేయడానికి అవకాశం వుంటుంది. రహదారిసౌకర్యాలు పెద్దవౌతాయి. అదేవిధంగా గన్నవరంనుండి పుట్టగుంటవరకు ఒకరోడ్డువేస్తే బుడమేరు ప్రక్కన ఉండేటటువంటి గ్రామాలకు కలపడానికి అవకాశంవున్నది. అంతేకాకుండా వరదవల్ల బాధపడే గ్రామాలకు రహదారిసౌకర్యాలు ఏర్పడే అవకాశం ఏర్పడుతుంది. అందుచేత నేను మంత్రిగారిని కోరేదేమంటే ముఖ్యంగానీటి మళ్లింపు సౌకర్యాలతోపాటు యీ మురుగు నివారణ స్కీమ్‌క్రింద రోడ్లనువేసే కార్యక్రమంకూడా చేపట్టితే ప్రజలుకూడా కొంత సహాయం యివ్వడానికి సిద్ధంగా ఉన్నారని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

(శ్రీ కె. అప్పారావు (కైకలూరు): అధ్యక్ష, మహాశయా, ఈ వరదల సంవర్భంలో నేను కొల్లేటి ప్రాంతం వాడను అవడంచేత ముఖ్యంగా మంత్రిగారికి రెండు మాటలు చెప్పదలచుకున్నాను. మిత్రులు బుడమేరు వరదల గురించి మాట్లాడారు. తమ్మిలేరు వరదల గురించి మాట్లాడారు, ఇటీవల కురిసినటు వంటి అధిక వర్షాలవల్ల ఎంత నష్టాన్ని కష్టాన్ని కలిగించినాయో చాల మంది మిత్రులు చెప్పారు. అయితే ఈ తమ్మిలేరు, ఈ బుడమేరు ఇంకా ఇతర మురుగు కాలువలు వచ్చి కొల్లేటిలో పడతాయి. ఒక్కొక్క ఏరు అంత నష్టాన్ని కలుగజేస్తున్నప్పుడు ఇవన్నీ వచ్చి కొల్లేటిలో పడి ఎంత నష్టము కలుగజేస్తాయో గమనించవలసివుంది.

అందులో ముఖ్యంగా పోలరాజు డ్రైన్ చాల కాలంనుంచి త్రవ్వలేదు. ఆ చుట్టుపట్ల రైతాంగం విపరీతంగా ఆందోళన చేస్తూనే ఉన్నారు. అయితే ఈ సంవత్సరం second crop ఆ ఏరియాలో చాల తక్కువగా ఇచ్చివున్నారు. మొన్న సుబ్బా రెడ్డిగారికి ఆ ప్రాంతంలోని రైతాంగము ఈ సంవత్సరం ముఖ్యంగా పోలరాజు కాలవ మరమ్మతులు తీసుకొంటారు కాబట్టి ఇదే సమయంలో పోలరాజు డ్రైన్ కూడా take up చేస్తే చాల బాగుంటుందని చెప్పినారు. మళ్ళీ రేపు రిజిస్టేషన్‌లో 3 సంవత్సరాల వరకు ఆగవలసి వస్తే చాల కష్టమైన విషయమని చెప్పారు. కలెక్టర్‌గారు కూడా ఈ డ్రైన్ యొక్క ఆవశ్యకతను ప్రభుత్వానికి వ్రాసినట్లుగా తెలుస్తున్నది. అందుచేత ఈ సంవత్సరం ఈ ఉప్పుటేరు widening scheme తోబాటు పోలరాజు డ్రైన్ విషయములో కూడా శ్రద్ధ తీసుకొని వెంటనే take up చేయవలసినదిగా కోరుతూ మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత చెప్పుకుంటున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు: అధ్యక్ష, ఈ పెదపల్లి వాగులపల్లి వాగుల్ని కొన్ని ప్రాంతములో పంటలకు దెబ్బ తగిలినది. కాని మాకు సంబంధించినంత వరకు ఏలూరు పట్టణమునకు దెబ్బ తగలడముతోబాటు పంటలకుకూడా నష్టము కలిగినది. ముఖ్యముగా ఈ నష్టాన్ని చూచినట్లైతే ఇది మానవ నిర్మిత నష్టమనడానికి సందేహము లేదు. ఈ మధ్య 1959-వ సంవత్సరములో ఒకసారి అ ట్లే రు వరదలు రావడం. ఊరిలో ప్రవేశించడం చాల నష్టం సంభవించడం అందరకు తెలిసినదే దానిని నివారించడానికిగాను ప్రయత్నములు మాత్రం చేదాము, చెదాము అనుకుంటున్నారుగాని అవన్నీ కాగితాలలోనే ఉండిపోయినాయి. 1959 తరువాత 62-లో ఈ ప్రమాదము మరొకసారి సంభవించింది. ముఖ్యంగా వచ్చిన ప్రమాదము ఏమిటన్నట్లైతే ఆ ఏరుకు సమీపములో ఉన్న ప్రాంతమంతాకూడా కొంచం ఇంచు మించుగా ఏలూరు పట్టణంలో సగం భాగం, శ్రామికులు చాల పేదవాళ్ళు నివశించే భాగం అది టౌన్ మొత్తము చూచుకున్నట్లైతే 110 వేలలో 60 వేల జనాభా ఉండే ఈ భాగానికి ఈ విపత్తు ఎప్పుడూ వస్తూ ఉంటుందన్నమాట. అందుచేత దీ ని ని గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం అవసరం, పెద్ద ఖర్చు పెట్టుకొనేటటువంటి వ్యవహారము కాదు. కాని వచ్చిన ప్రమాదము ఏమిటంటే ఇంత హెచ్చు నష్టము సంభవిస్తోంది. But the pity is we are flooded out under the nose of the flood control division ఆది చూచుకున్నట్లైతే విస్మరించ వలసిన విషయము కాకుండా పోతున్నది అన్నమాట. ఇలా జరుగుతున్నప్పుడు కూడా ఈ flood control division ఇక్కడనుంచి ఎత్తేసి, ఈ flood control division వర్కులు అక్కరలేదు, అంతా పూర్తి అయిపోయింది అని విశాఖపట్టణానికి మార్చారన్నమాట. ఇది ఒక విచిత్రమైన విషయం. ఎక్కడి

జరిగినదన్నమాట, కొల్లేటి ప్రక్కన ఉన్న గ్రామాలలో ఈ వరద దెబ్బ మామూలుగా ఉంటుంది. కొల్లేటిని ఆనుకున్న గ్రామాలు, కొల్లేటిలంకలు చూచుకొన్నట్లైతే ఆ భూములు చాలా నష్టానికి గురి అయినాయి. 62వ సంవత్సరంలో వచ్చినటువంటి వరదల దెబ్బకు ఇంతవరకు తట్టుకోలేదు. ప్రభుత్వాన్ని రెమిషన్ కోరినారుగాని ఇంకా స్క్రూటినీ లోనే ఉన్నది. consideration లోనే ఉన్నది. అది consideration లోనే ఉండగానే మరొకసారి వరద వచ్చింది. ప్రతి సంవత్సరం ఈ విధముగా నష్టం అవుతుంది కనుక ప్రభుత్వంవారు వెంటనే ఆలోచించి గత సంవత్సరం రావాల్సిన రెమిషన్ విషయం తేల్చవలసినదని, గత సంవత్సరం నానవేసినట్లు కాకుండా ఈసారి కాస్త తొందరగా ఇవ్వమని ప్రభుత్వ దృష్టికి ఈయొక్క దుస్థితిని తీసుకొనివస్తే ఈ విషయంలో కాస్త తొందరపడతారని తొందరగా ప్రజల కష్టాలను తొలగిస్తారని నమ్ముతున్నాను.

శ్రీ విఠల్‌రావు (అదిలాబాద్) : అధ్యక్ష, గత 5, 6 సంవత్సరముల నుంచి ఆదిలాబాద్ తాలుకాలో సాత్నాలా నది వరదల వల్ల ఎంతో నష్టము కలుగుతూ ఉన్నది. ఈ సంవత్సరం కూడా వరదలువచ్చి 76 గ్రామాలు కొట్టుకొని పోయినాయి పంటలకు కూడా ఎంతో నష్టము కలిగించి వరదలు రాగానే, ప్రభుత్వము మాత్రము ప్రతి కుటుంబానికి 10 రూ॥ల నుంచి 30 రూ॥ల వరకు సహాయము ఇస్తుంది. ఈ విధంగా ప్రభుత్వము ప్రతి సంవత్సరము 10, 15 వేల రూపాయలు ఖర్చుపెట్టుకొంటూ వస్తున్నది. కాని, ఈ విధంగా ప్రతి సంవత్సరము ప్రభుత్వము 10, 15 వేలు రూపాయలు ఖర్చుపెట్టే బదులు ఈ సాత్నాలా నదికి చిన్న ఆనకట్టలు కట్టినట్లు యిలే, వరదలు ఎప్పటికీ రాకుండా ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుంది. అయితే ప్రశ్నల సందర్భంలో Irrigation మంత్రిగారు చెప్పుతూ, ఒక్క ప్రాజెక్టు కట్టాలంటే ఎంతో డబ్బు ఖర్చు అవుతుంది. కాబట్టి ఇది తొందరగా కట్టడము అసంభవమని అన్నారు కాని ఒక పెద్ద ప్రాజెక్టు కట్టే బదులు, ఈ నదికి చిన్న చిన్నవి మూడు ఆనకట్టలు కట్టినాగాని ఇప్పుడు వచ్చే వరదలు రాకుండ పోతాయని మనవి చేస్తున్నాను. నేను Department ద్వారాకూడా కనుకొన్నాను. మూడు చిన్న ఆనకట్టలకు ఒక లక్ష రూపాయలు మాత్రము ఖర్చుఅవుతుంది. వాటివల్ల వరదలు రాకుండా అవుతుందని వారు చెప్పారు. ఈ వరదలు రాగానే, ఎన్నో గ్రామాలలో ఇళ్లు కొట్టుకొనిపోయి, వారు ఇళ్లు లేకుండా అవుతారు. తాశీల్దారు; అధికార్లు మాత్రముపోయి మీకు వేరే ఒకచోట జాగాలు ఇప్పిస్తామని చెప్పుతారు. కాని. చాలా చోట్ల ఇంతవరకు house sites వానికి allot చేయలేదు. కనుక ఈ సందర్భంలో నేను మంత్రిగారిని కోరేది, అక్కడ వరదలు రాగానే, ఈ land acquisition procedure ordinary గా అక్కడ apply చేయకుండ

ప్రయాణం చేస్తూఉండగా, ఆరాత్రిపూట అవిధముగా అచెట్లక్రిందనోలేక కొంచెం ఎత్తైన ప్రదేశాలలోనో వారు ఉన్నటువంటి దృశ్యాన్ని చూచాను. అనేక drainage schemes తీసుకొనక పోవడం వలన, వరదలు వచ్చి ఆ రీతిగా చాలా పంట నాశనము కావడమే కాకుండా,అక్కడ ఉన్న పేదవారిగుడిసెలు కొట్టుకొని పోవడం కూడ జరిగింది. అంతేగాక, ఈ వరదలవలన నూర్ల కొలది tanks breach అయినాయని శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలనుంచి వచ్చినటువంటి వార్తలను బట్టి తెలుస్తున్నది. దీనికి రెండురకాలైన సహాయముచేయవచ్చు.తక్షణమే వారికి remissions ఇవ్వడం ద్వారా ఇవ్వగలిగిన సహాయం ఒకటి. అయితే remission ఇచ్చే విషయంలో, ఇంతకు ముందు, రెండు అణాలు కంచె తక్కువ పండితేనే, remission ఇస్తామనేటటువంటి పద్ధతి ఉండేది ఆ తరువాత నాలుగు అణాల పంటకంచె తక్కువ పండితేనే remission ఇస్తామని అంటున్నారు. కాని ఈ దినం వచ్చినటువంటి నష్టము, పంట పండక పోవడమేకాదు, ఆ తరువాత రైతులు ఖర్చు పెట్టుకోవలసిన అవసరం ఉన్నది. ఇంతసేపు మనము విన్నాము. వరదవచ్చిందంటే, దానితో ఇసుక తిన్నెలను తెచ్చి పెట్టడం జరిగి, దానికి గాను రైతులు ప్రత్యేకంగా ఖర్చు పెట్టుకొని సేద్యం చేసుకొనేటటువంటి పరిస్థితి ఏర్పడింది. కనుక ఈదినం ప్రభుత్వం ఇది జాగ్రత్తగా గమనించే 8 అణాలు కంచె తక్కువ పండినాసరే దానికి remission ఇవ్వాలని నేను ప్రత్యేకంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత వారికి అప్పులు కూడా తక్షణమే ఇవ్వడం అనేటటువంటిది చాలా ముఖ్యమైనటువంటిది. వారికి అవసరమై నటువంటిది. ఖర్చులకు గాను డబ్బు లేకపోయినట్లయితే, వ్యవసాయానికి ఉన్న కొద్ది పాటిలోనైనా తక్షణము చేసుకోవడానికి కాదు. ఆక్కడ పాకలు పోయినటువంటి వారికి కనీసం ఉండడానికి అవసరమైనటువంటి పాకలు వేసుకోవడానికి గాను, రైతులకు తక్షణం అప్పులు ఇచ్చేటటువంటి కార్యక్రమము కూడా ప్రధానమైనది, మరొకటి ఏమిటంటే చాలాచోట్ల పంటదెబ్బ తినడంతోపాటు, అక్కడ ఉన్నటువంటి పశువులకు మేత లేనటటువంటి పరిస్థితి ఏర్పడిందని మనము వింటున్నాము. కాబట్టి ప్రభుత్వము ఆ మేతకుగాను కొన్ని సదుపాయములు చేయవలసిన అవసరంఉన్నది. ఇది కూడా ప్రభుత్వము జాగ్రత్తగా గమనించవలసియున్నది. తరువాత వరదలు వచ్చి గండ్లు పడిన చెరువుల విషయంలో ఆ గండ్లు తక్షణమే పూడ్చక పోవడం వలన ఆక్కడ ఏర్పడిన స్థితి ఉన్నది ఉన్నట్లుగానే permanent గా చేసిన వారము అవుతాము. వరదలు వచ్చి చెరువులకు గండ్లు పడితే అప్పుడు ప్రభుత్వము తక్షణమే చర్యతీసుకోకపోతే, మరి వచ్చే సంవత్సరం నుంచి, దాని ద్వారా ఏర్పరచేటటువంటి నష్టము అది permanentగా ఏర్పడిపోతుంది. కాబట్టి ప్రభుత్వము ఈ చెఱువులకు గండ్లు పూడ్చడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది.అన్నిటికంటె ముఖ్యమైనది, ఈనమన్యను

శ్రీ యన్. రామచంద్రారెడ్డి: అధ్యక్ష, వరదల వల్ల జరిగిన నష్టాన్ని గురించి ప్రభుత్వం ఏవిధంగా నివారణ చేయాలనే సమస్యపై 22 మంది గౌ. సభ్యులు మాట్లాడారు. అక్టోబరు నెలలో వచ్చిన సైక్లోన్, అధిక వర్షాలవల్ల వరదలు రావడం జరిగింది. ఈ వరదలవల్ల అయిదారు జిల్లాలలో చాలనష్టం జరిగింది. కోస్తా జిల్లాలలో ముఖ్యంగా నష్టం జరిగింది. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో అక్కడక్కడ వర్షాలు పచ్చినందువల్ల అదివరకు అనావృష్టిగా ఉన్నచోట, ఇప్పుడు కొంత లాభం జరిగిన మాట వాస్తవమే. ఈ వరదలవల్ల పైర్లు మునిగిపోయినచోట పెనుపెంటనే చర్యలుగైకొనుట జరిగింది. ముఖ్య మంత్రిగారు, ఇరిగేషన్ శాఖామాత్యులు, వ్యవసాయ శాఖామాత్యులు, మేమందరం జిల్లాలు పర్యటనకు పంచుకుని వెళ్ళడమేకాదు, బోర్డుమెంబర్సు కూడ జిల్లాలవారీగా వెళ్ళి ప్రత్యక్షంగాచూసి ఏప్రాంతంలో ఎంతనష్ట మయినది. ఏవిధంగా తాత్కాలిక నివారణోపాయాలు చేయవలసియుంటుంది, శాశ్వతంగా ఏవిధంగా సహాయం చేయవలసి యుంటుంది, విపులంగా చూడటం జరిగింది. జిల్లాలకు వెళ్ళినపుడు శాసనసభ్యులు, పంచాయితీ సమితి అధ్యక్షులు,- వారందరు ఆప్రాంతాలకు వచ్చి జరిగిన నష్టం వివరంగా చూపెట్టారు. అయితే ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలికంగా రు, 30 నుంచి రు. 50 వరకు ఇళ్ళుపోయిన వారికి సహాయం చేస్తున్నారు. శాశ్వత వివారణకు ప్రభుత్వం చర్య గైకొనుట లేదని కొంతమంది సభ్యులు చెప్పారు. అది వాస్తవం కాదు. Flood Control Protection స్కీమ్సుకు phased programme ఏర్పాటు చేసుకొని ఎప్పుడు take-up చేయాలో చూస్తున్నాము. డబ్బుకొరతవల్ల ఇబ్బందులు వస్తున్నాయి. మూడవ ప్రణాళికలో రు. 152, 93,000 కేటాయించు కొనడం జరిగింది. ఇది కేంద్రప్రభుత్వం నుంచి అప్పు రూపేణారావాలి. ఈకొరతవల్ల స్కీమ్సు ఒక్కొమ్మడిగా తీసుకొని drainage facilities కలుగజేయడానికి అవరోధం వస్తోంది. కేంద్రంనుంచి డబ్బు వస్తే శాశ్వత నివారణ చర్యలు గైకొనుటకు అవకాశం ఉంటుంది. 63-64 సంలో తీసుకున్న స్కీమ్సు దాదాపు 26 లక్షల కేటాయింపు శాశ్వత relief యివ్వడానికి ఉన్నది. దాదాపు 146 స్కీమ్సుఉన్నవి. 56 స్కీమ్సు ఇదివరకే పూర్తిచేసుకొన్నాము. మిగతా స్కీమ్సు అమలులో ఉన్నవి. ఈవరదల వల్ల వచ్చిన నష్టమునకు, తాత్కాలిక relief ఇవ్వడానికి కనీసం 25 లక్షలు ఇస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారు ప్లానింగ్ కమిషన్‌కు వ్రాయడం జరిగింది. ఆవిధంగా డబ్బు ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వం నుంచి సహాయం వచ్చినప్పుడు ఎక్కువమందులు చేసుకొనుటకు అవకాశం ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం ఎప్పటి కప్పుడు ప్రయత్నం చేస్తోంది. హెచ్చుగా వరదలువస్తే పశ్చిమగోదావరి జిల్లాకు వ్యవసాయశాఖామాత్యులు, సుబ్బారెడ్డిగారు వెళ్ళిచూశారు. వీరు పట్టణంలోకి low level areas లోకి వస్తే అక్కడ నివసిస్తున్నవారికి బయటికి తెచ్చి పాఠశాలల భవనములలో పెట్టి భోజనాలు ఏర్పాటుచేసి, ఫిలాంత్రపిక్

చేయాలని, అజ్మాయిషీ జరిగిందని, జరగలేదని, అనే పరిశ్న ఉత్పన్నం కాకూడదని కలెక్టర్సుకు చెప్పడం జరిగింది. Intensive అజ్మాయిషీ జరిగినప్పుడు ఎన్ని రోజులు మునిగినది, ఎంతనష్టం జరిగింది తెలుస్తుంది. కొన్ని ప్రాంతాలలో అయిదారు రోజులు పూర్తిగా మునిగిపోతే గడ్డికూడా పనికిరాకపోయింది. ఒక రోజు మునిగిపోతే 1 బస్తా ఎకరానికి, నష్టమైన పాశ్చింతాలు లేకపోలేదు. ఎన్ని లక్షలు, కోట్లు, నష్టమయినది ఇప్పుడు చెప్పడానికి అవకాశంలేదుగనుక intensive అజమాయిషీ రూల్సు ప్రకారం చేయాలనేది ఉత్తర్వులు ఇచ్చాము.అది జరిగినప్పుడు అవస్నీ అడంగులలో నోట్ చేస్తారు. రెమిషన్ రూల్సు అప్లై చేసినప్పుడు ఆ విధంగా రెమిషన్ వస్తుంది. కేవలం రెమిషన్ ఇస్తే రైతులు సంతృప్తి పడతారనికాదు. వారికి రెండవ పంటను, ఏ పాశ్చింతంలో వీలుంటుందో, నీరు ఇవ్వాలని చెప్పడం జరిగింది. కొన్ని జిల్లాలలో కలెక్టర్సు కాన్ఫరెన్సు పిలిచి వరదబాధితులుగా ఎవరు నష్టపడ్డారో వారికి మొదలు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటే ఇవ్వవలసినదిగా చెప్పడం జరిగింది. అదేవిధంగా కృష్ణా జిల్లాలో కలెక్టరు సమావేశం ఏర్పాటు చేశారు. మన ఎ సి. సుబ్బారెడ్డిగారుకూడ వచ్చే నెలలో ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఏ పాశ్చింతంలో బాగా నష్టం జరిగిందో, ఏ పాశ్చింతంలో దాళవాపంటకు, రెండవపంటకు నీరు ఇవ్వటానికి అవకాశం ఉంటుందో, అవస్నీ పరిశీలన చేసిన తర్వాత ఇవ్వటానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను. కనీసం రెండవపంట అయినా పండించుకోవటానికి అవకాశం ఉంటే, అటువంటివారికి విత్తనాలు, ఎరువులు సరఫరాచేసి, షార్ట్‌టరమ్‌లోన్స్ కూడ ఇవ్వటానికి అవకాశం ఉంటే, ఇవ్వమని పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్‌లకు, ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు చెప్పటం జరిగింది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకొంటూనేఉన్నది. ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు అర్ధం చేసుకొంటున్నది. కలెక్టర్‌నుండి నాన్ అఫీషియల్స్ జిల్లా పరిషత్‌లనుండి వచ్చే రిపోర్టులను వెనువెంటనే ప్రభుత్వం పరిశీలనచేసి, ఎప్పటికప్పుడు ఉత్తరువులు ఇస్తూనేఉన్నది. దీనిపైన 22 మంది గౌ. సభ్యులు మాట్లాడారు. వారందరు చెప్పినదానికి విడివిడిగా సమాధానం చెప్పాలంటే చాలాకాలం పడుతుంది. వారు చెప్పిన విషయాలన్నింటికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నది, విశాఖ జిల్లాలోని పరిస్థితులుగురించి విశ్వనాధంగారు చెప్పారు. దానికి పెద్దపెద్ద స్కీములు ఉన్నాయి. కారదానది బాగా పొంగి గట్లు తెగిపోయినప్పుడు చాలా నష్టం జరిగింది. కొన్నిచోట్ల భూములలో ఆరు అడుగులవరకు ఇసుకమేట వేసుకుపోయిన పరిస్థితి ఉన్నది. గత సంవత్సరం ఇదేవిధంగా కాండ్‌కేట్ అయినపుడు బుల్‌డోజర్స్‌తో తీసివేయటానికి ప్రభుత్వం చర్యలు తైకొన్నది. ఈ సంవత్సరంకూడ అంచుతుచర్యలు

submerged by floods have been reported but the correct extent of damage sustained to crops is not yet known as the loss of crops can be estimated only after intensive azmoish. Measures to provide immediate relief to the flood victims were already taken by Collectors wherever necessary, through distribution of rice, clothes, .fodder for the cattle etc., the people whose houses have been washed off or submerged were given shelters in public buildings like schools, choultries etc., and everything necessary to safeguard the life of men and animals was done immediately on the occurance of the floods. The proposals for the postponement of collections of land revenue and loans for the grant of remission etc., are awaited from some of the Collectors and the proposals received already are under scrutiny of the Government. Collectors have already begun intensive azmoish of lands submerged by flood waters and their proposals are expected soon. Cash grants to the persons whose houses have been damaged are given at the rate of Rs. 30/- per family and in some special cases at the rate of Rs. 50/- per family. Action to grant loans under taccavi rules and also special loans for purchase of seeds, manures etc., to the needy ryots is being taken. Proposals for grant of subsidy wells, road works, minor irrigation works etc., are also under consideration in the concerned Departments, i. e. Revenue, Food and Agriculture, Panchayati Raj and P. W. D. Measures for flood protection on long term basis to give permanent relief to the areas liable to be damaged by floods are also under contemplation. The Chief Minister, myself and some of my colleagues and also Members of the Board of Revenue have toured the flood-affected areas to gain the first-hand knowledge of the damage caused to the crops and property. It is commendable to note that due to timely action of local officers and non-officials, there has hardly been any loss of life. It will thus be seen that the Government are fully aware of the situation and are taking prompt steps to give sufficient relief to the distressed.

Relief measures recommended : The Collector has proposed several measures of relief, such as grant of taccavi loans, liberalised remission of assessment in regard to both wet crops and dry crops, postponement of collection of loans and land revenue, repairs to the minor and major irrigation sources, repairs to the damaged Highways, Zilla Parishad and Panchayat Samithi roads and also long term measures for the prevention of floods in the rivers Tandava and Varaha etc. The Collector has also suggested that the scheme of digging Sanidani Kalva to protect the people in Elamanchili and Anakapalli taluks from frequent floods may be taken up.

All the proposals will be carefully considered and suitable orders issued as early as possible.

2. *East Godavari District :* The up-land taluks of Tuni, Peddapuram, Prattipad, Pithapuram and Kakinada Taluks experienced drought conditions in the months of August and September, 1963, and the Collector proposed relief measures to provide employment to the labourers. The proposals are under the consideration of the Government. In the wake of drought, floods followed in the same areas in the last week of October. The floods in the Yeleru river and other minor drains caused considerable damage and about 105 villages in Tuni, Pithapuram. Peddapuram and Kakinada taluks were affected by floods The area submerged is estimated to be 67, 548 acres, of which 35,000 acres is said to have been badly damaged, This extent comprises areas cultivated with paddy, chillies. sugar-cane and pulses. 1600 houses were damaged and cash grants to the tune of Rs. 29,000 were given to provide, immediate relief to the victims. Free distribution of rice was also made.

4. *Krishna District :* There were heavy rains from 20th to 23rd October, and the Budameru and some minor drains were in spate. Tiruvur, Nuzvid, Gannavaram and Vijayawada taluks were affected by the floods. The low-lying areas in Vijayawada town were submerged. Several roads and irrigation sources in the above taluks were damaged. The Collector took up immediate relief measures and about 2000 persons were given shelter in schools and choultries and freely fed. More than 600 houses were damaged and the Collector promised to give them immediate relief. Particulars of relief granted are awaited from the Collector. Large extents of lands containing paddy and other crops were submerged. In Gannavaram taluk alone, about 20,000 acres in 31 villages were submerged. The details of the actual damage sustained will be known after the fields are completely azmoished. The Collector promised to submit proposals for remission of assessment etc., in December, after correctly assessing the damages caused to crops etc. The Collector has already submitted some preliminary reports proposing certain short and long term relief measures, which are under examination in the departments concerned. Necessary orders will be issued as earlyas possible.

5. *Guntur District :* On account of the heavy rains from the 20th October, there were heavy floods and large extents of land in Baptla, Tenali etc, taluks were damaged. Several roads and irrigation sources were also damaged. The details of the works damaged are briefly stated below:

Damages : 43 roads under the control of the Zilla Parishad were damaged and the Collector has stated that the repairs would cost about Rs. 5,38,000. 23 M. I. sources were damaged and the cost of repairs of these sources is estimated at Rs. 83,000/-. The Board of Revenue has addressed the Chief Engineer, Local Administration and Public Health for taking immediate action to repair the M. I. sources.